అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును. సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణుల మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

సంపుటి : 17 సంచిక : 303 | 14-12-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



2

## ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు.



2

## వసూళ్లు మానుకోండి

**ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆగ్రహం**

ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు.



2

## ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఏ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు.

# రేవంత్ రెడ్డి, మెస్సీ ఫ్రెండ్లీ మ్యాచ్

**మెస్సీ రెండు గోల్స్.. గోల్ చేసిన రేవంత్ రెడ్డి...**

**ఇరుజట్లతో ఫొటోలు దిగిన రేవంత్ రెడ్డి, మెస్సీ**

**స్టేడియంలో తిరుగుతూ అభివాదం**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోల్ చేశారు. అదే మ్యాచ్‌లో ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ కూడా రెండు గోల్స్ సాధించారు. గోట్ కప్ పేరుతో ఈ ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సీ, రేవంత్ రెడ్డి ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడారు. సింగరేణి ఆర్ఆర్ జట్టు తరపున రేవంత్ రెడ్డి, అపర్ణ జట్టు తరపున లియోనల్ మెస్సీ ఆడారు.



మ్యాచ్ చివరి 5 నిమిషాల్లో వీరిద్దరూ బరిలో దిగారు. రేవంత్ రెడ్డి వచ్చీ రావడంతోనే గోల్ కొట్టి అలరించారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి రేవంత్ రెడ్డి, మెస్సీ ఫొటోలు దిగారు. ఇద్దరూ స్టేడియంలో కలియతిరుగుతూ అభిమాను లకు అభివాదం చేశారు. కాంగ్రెస్ అగ్రనాయకుడు రా హుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ కుమారుడు, కుమార్తె ఈ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.



## హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

2

**కలుషితాహారం కేసులు కనిపించడం లేదా**

**మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?**

**సిఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం**



## నేడు రెండో విడత పంచాయితీ

**3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక**

**దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ**

**ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్**

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**



6 లో..

తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలిం చుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శు క్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు.



## వేర్వేరు చోట్ల ఫుడ్ పాయిజనింగ్

**66 మంది విద్యార్థులకు అస్వస్థత వివిధ ఆస్పత్రుల్లో చికిత్స**

వార్త 2లో


## తిరువనంతపురంలో కాషాయ జెండా

**కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం**

**101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ**

**కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని**

2



# ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

### సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఆటలా?

### కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి

### బండి పిఆర్‌వో పోస్టుపై ఈటెల ఆగ్రహం

**హనుమకొండ, అక్షరకలం ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకో వాలని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని... తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకు ండా కొంతమంది తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. అయితే వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజ లు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు .

# వసూళ్లు మానుకోండి

### ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్ళు

### హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆగ్రహం

**హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి**

ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు .ప్రభుత్వ అవకాశాలను వాడుకుని ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో గౌరవంగా బతకాలని సూచించారు. గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ మధ్య కాలంలో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలకు సంబంధించిన వార్తలు నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయి. వేడుక జరిగితే చాలు.. అది చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. గుంపులుగా అక్కడకు చేరి బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. గతంలో కొందరు నెటిజనులు ఈ సమస్యను సీపీ సజ్జనార్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తాజాగా సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లకు వార్నింగ్ ఇచ్చారు. ఇక మీదట వారు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.తాజాగా అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. సీపీ సజ్జనార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడితే ట్రాన్స్‌జెండర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.. వాటిని వినియోగించుకుని.. గౌరవప్రదంగా జీవనం సాగించాలని సూచించారు. తమ చేష్టలతో సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. సీఐడీ, మహిళా భద్రతా విభాగ అడిషనల్ ఏడీజీ చారు సిన్హా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సజ్జనార్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు పెరుగుతున్నాయని.. వారి మధ్య రాజుకుంటున్న ఆధిపత్య పోరు.. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాక, ప్రాణ నష్టానికి కూడా దారితీస్తున్నాయని సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ట్రాన్స్‌జెండర్ల మీద.. ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.మరీ ముఖ్యంగా వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో ట్రాన్స్‌జెండర్లు గుంపుగా ఇళ్లపైకి వెళ్లి జనాలను ఇబ్బంది పెట్టడమే కాక.. వారి వద్ద నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇకపై ట్రాన్స్‌జెండర్లు ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.అనంతరం ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికి గాను మహిళా భద్రతా విభాగంలో 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వారిని ఎవరైనా వేధింపులకు గురిచేసినా.. వెంటనే ఈ వింగ్‌ను సంప్రదించవచ్చని చారు సిన్హా తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

### దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.



# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

### కలుషితాహారం కేసులు కనిపించడం లేదా

### మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?

### సిఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది



విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్



ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్



ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు. ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత



విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.



# వేర్వేరు చోట్ల ఫుడ్ పాయిజనింగ్

### 66 మంది విద్యార్థులకు అస్వస్థత

### వివిధ ఆస్పత్రుల్లో చికిత్స

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం రాత్రి పాడైపోయిన పెరుగును ఆహారంలో ఇవ్వడంతో 22 మంది చిన్నారులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అలాగే మాదాపూర్ పరిధిలోని చంద్రానాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో కలుషితమైన పాయసం తిని 44 మంది విద్యార్థులు దవాఖాన పాలయ్యారు. అన్ని వసతులూ అందుబాటులో ఉండాల్సిన మహానగరంలోనే ఒకేరోజు 66 మంది విద్యార్థులు కలుషితాహారం బారినపడ్డారు. విద్యార్థులకు కింగ్‌కోఠి, నిలోఫర్, కొండాపూర్ దవాఖానలు, రెయిన్‌బో హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో 337 మంది విద్యార్థినులు చదువుతున్నారు. గురువారం రాత్రి భోజనం తిన్నతర్వాత తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. వారిని అంబులెన్స్‌లో కింగ్‌కోఠి, నిలోఫర్ దవాఖానలకు తరలించారు. పాడైన పెరుగు తినడం వల్లే అస్వస్థతకు గురైనట్టు విద్యార్థినులు తెలిపారు. ఘటన గురించి తెలిసి తల్లిదండ్రులు గురుకుల పాఠశాల వద్దకు, దవాఖానల వద్దకు చేరుకొని ఆందోళన వ్యక్తంచేశారు. చంద్రానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కలుషితం కావడంతో 44 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం తిన్న తనవాత 44 మంది అస్వస్థతకు గురయ్యారు. ఉపాధ్యాయులు అంబులెన్స్ ద్వారా 38 మందిని కొండాపూర్ ఏరియా దవాఖానకు తరలించారు. ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో నానక్‌రాంగూడలోని రెయిన్‌బో దవాఖానకు తరలించి చికిత్స అందించారు. మధ్యాహ్న భోజనంలో పాడైన పాయసం తినడం వల్లనే అస్వస్థతకు గురైనట్టు తెలుస్తున్నది. 44 మందికి విద్యార్థులు అస్వస్థతకు గురైనా ఉపాధ్యాయులు తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు చెప్తున్నారు. సాయంత్రమైనా తమ పిల్లలు ఇంటికి రాకపోవడంతో 5 గంటలకు తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఆరా తీశారు.

# తిరువనంతపురంలో కాషాయ జెండా

### కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం

### 101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ

### కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని

### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన

### పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ

**తిరువనంతపురం, అక్షరకలం ప్రతినిధి**

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఏపికి పెట్టుబడులపై వైసిపి ఫేక్ ప్రచారం

### ఎపి టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం,**

ఏపీకి వచ్చే పెట్టుబడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రో యాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పల్లా శ్రీనివాసరావు. ఎకనామిక్ రీజన్ డెవలప్‌మెంట్ సమావేశంలో 2032 టార్గెటెను పెట్టుకున్నామని వివరించారు. 38 వేల స్క్వేర్ కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని తాము అనుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సహకారంతో తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు పల్లా శ్రీనివాసరావు. స్టీల్ ప్లాంట్‌పై పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న ఘటనలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొంతమంది వారి మనుగడ కోసం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారేమోనని అనుమానంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలపై విచారణ చేయాలని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను కోరారని అన్నారు. కార్మికుల పక్షానా యాజమాన్యం బాధ్యతగా ఉండి స్టీల్ ప్లాంట్‌ని ముందుకు తీసుకువెళ్లాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన

## భారత్‌పై 50శాతం సుంకాలపై ఆగ్రహం

**వాషింగ్టన్,**



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎత్తుగడను హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు వ్యతిరేకించారు. ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా వాళ్లు తీర్మానం చేశారు. ఇండియాపై అదనపు సుంకాన్ని విధించడం అక్రమం అని పేర్కొన్నారు. అమెరికా వర్కర్లు, వినియోగదారులు, ద్వైపాక్షిక సంబంధాలకు ఇది హానికరమైందని ఆ ముగ్గురు చట్టసభ ప్రతినిధులు ఆరోపించారు. డిబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను వినియోగించి భారత్‌తో పాటు బ్రెజిల్ దేశాలపై విధించిన అదనపు సుంకాలను ఎత్తవేయాలని చట్టసభ ప్రతినిధులు తమ తీర్మానంలో కోరారు. భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారని, దాన్ని ఎత్తివేయాలని కోరుతూ చట్టసభప్రతినిధులు తమ తీర్మానంలో డిమాండ్ చేశారు. సాంస్కృతికపరంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత ముఖ్యమైన భాగస్వామి అని, అక్రమంగా టారీఫ్‌లు విధించడం అంటే నార్త్ టెక్సాస్ ప్రజలపై భారం మోపడమే అని కాంగ్రెస్ నేత మార్క్ వీసే అన్నారు. టారిఫ్‌ల వల్ల సరఫరా క్రమం దెబ్బతింటుందని, అమెరికా వర్కర్లకు హాని కలుగుతుందని, వినియోగదారుల ఖర్చులు పెరుగుతాయని ప్రతినిధి కృష్ణమూర్తి తెలిపారు.

# చంద్రబాబు తదితరుకు భారీ ఊరట

### ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఎసిబి కోర్టు



**అమరావతి,**

వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014–19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబనెట్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెర్రాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్రబాబు (ఏ–25), ముంబై, ఢిల్లీకి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులను నిందితుల జాబితాలో చేర్చారు. మొత్తం 99 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. కేసులో దర్యాప్తు పూర్తయినట్లు కొద్దిరోజుల క్రితం సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు నివేదిక ఇచ్చారు. అయితే ఖజానాకు ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని.. కేసును ఉపసంహరించుకుంటున్నట్లు అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. ఇందుకు అభ్యంతరం లేదని ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అఫిడవిట్ ఇచ్చారు. కోర్టు తీర్పు వెలువడుతుందనే సమయానికి ఆ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైసీపీ నేత గౌతంరెడ్డి రంగప్రవేశం చేశారు. తీర్పు ఇచ్చే ముందు తన వాదనలను వినాలని ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి విచారణార్హత లేదంటూ న్యాయాధికారి పి.భాస్కరరావు పిటిషన్‌ను గురువారం కొట్టివేశారు. ఆ క్రమంలోనే ÷బైర్ నెట్ కేసును కూడా కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. రాజకీయ కుట్రతోనే.. ఫైబనెట్ కేసులో చంద్రబాబుపై దర్యాప్తు చేపట్టిన సీఐడి అభియోగాలను నిరూపించలేక పోయింది. అక్రమాలు జరిగలేదని స్పష్టం చేసింది. ఆయనపై అవినీతి ముద్ర వేసి గత ఎన్నికల్లో లబ్ది పొందాలన్న రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని తేలిపోయింది. దీంతో సాక్ష్యాధారాలు లేక కేసును కొట్టివేసింది.

# ఓడిన అభ్యర్థుల ఆందోళన

### లక్షలు ఖర్చు చేసినా ఓట్లేయలేదని నిలదీత

### తమ డబ్బులు వాపస్ ఇవ్వాలంటూ ఒత్తడి

**నల్లగొండ,**

తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రెండోవిడత ఆదివారం జరుగబోతున్నాయి. తొలివిడతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్తులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా.. అదే రోజు ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుస్తామనే ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయాడు. దేవుడి ఫోటోతో ఇంటింటికీ తిరుగుతూ తన డబ్బులు ఇవ్వాలని కోరుతున్నాడు. జిల్లాలోని నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఓట్లు వేశామని చెబుతున్న ఓటర్లను దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నాడు సదరు సర్పంచ్ అభ్యర్థి. అందరూ తనకే ఓట్లు వేస్తే ఎలా ఓడిపోయానంటూ ఓటర్లను నిలదీస్తూ కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఈ ఎన్నికల కోసం రూ. 10 లక్షలకు పైగా ఖర్చు చేశానని బాధితుడు వాపోతున్నాడు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఓడిపోయిన అభ్యర్థులు ఇలానే తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతామంటూ ఓడిపోయిన అభ్యర్థులు బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇలా మెదక్, వరంగల్ జిల్లాల్లో కూడా కొందరు అభ్యర్థులు రోడ్డున పడ్డారు. డబ్బులు తీసుకుని తమకు ఓటేయలేదని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత పూర్తయ్యింది. రెండో విడతలో ప్రచారం పూర్తి కావడంతో నేడు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా రెండు, మూడో విడతల్లో కొన్ని పంచాయతీలు ఎకగ్రీవాలయ్యాయి. పోటీ ఉన్న చోట సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతులేని హామీలతో పాటు, సాయంత్రం మందు, విందులతో పాటు, మహిళలకు చీర, సారెలను అందజేస్తున్నారు. అంతేకాక ఓటుకు, రూ.2 వేలు ఇస్తామని హామీ ఇస్తుండటంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే వరి కోతలు పూర్తికావటంతో అందరూ ఎన్నికలపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో ఎన్నికల సంబురాలు కనిపిస్తున్నాయి. మరో పక్క పోటీలో ఉన్న గ్రామాల్లో కొందరు యువత విజయంపై బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏకగ్రీవం అయిన పంచాయతీల్లో ఎన్నికల వాతావరణం కనిపించటం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని ఓటర్లలో నిరుత్సాహం కనిపిస్తోంది.

# చాంద్రాయణగుట్టలో దారుణం

### బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య

**హైదరాబాద్**

హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్టలో దారుణం చోటుచేసుకుంది. పక్కింటి పిల్లలతో తరచూ గొడవ పడుతున్నాడనే కోపంతో పదేళ్ల బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య చేశాడు. బాలుడి తలను రోడ్డుకేసి బాదడంతో తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్టకు చెందిన ఓ మహిళకు గతంలో వివాహమైంది. భర్తతో విభేదాల కారణంగా విడాకులు తీసుకుని, అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. ఆమె మొదటి భర్త కుమారుడైన షేక్ మహ్మద్ అజహర్ (10) కూడా వారితోనే ఉంటున్నాడు. అయితే, అజహర్ తరచూ ఇరుగుపొరుగు పిల్లలతో గొడవ పడేవాడు. ఈ విషయమై స్థానికులు బాలుడి సవతి తండ్రిని నిలదీసేవారు. ఈ క్రమంలోనే ఈ నెల 7న తీవ్ర ఆగ్రహానికి గురైన నిందితుడు.. బాలుడి తలను పట్టుకుని రోడ్డుకేసి బలంగా కొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలైన అజహర్‌ను కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడైన సవతి తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# భార్యను చంపి, వీడియో పెట్టి భర్త ఆత్మహత్య

### భూపాలపల్లిలో దారుణ ఘటన


**జయశంకర్ భూపాలపల్లి,**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గణపురం మండలం సీతారాంపురం గ్రామంలో భార్యను హతమార్చి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన బాలాజీ రామాచారి (50) తన భార్య సంధ్య (42)ను తాడుతో ఉరి బిగించి హత్య చేశాడు. అనంతరం అతను కూడా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు రామాచారి ఒక వీడియోను రికార్డు చేశాడు. తన భార్య, కూతురు వేధింపులు తట్టుకోలేకే ఈ దారుణానికి పాల్పడినట్లు వీడియోలో పేర్కొన్నాడు. ఆ వీడియోను తన ఫోన్‌లో స్టేటస్‌గా ఉంచినట్లు సమాచారం. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, రామాచారికి ఇది రెండో వివాహం. మొదటి భార్య మరణించడంతో సంధ్యను వివాహం చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కోల్‌కతాలో మెస్సీకి 70 అడుగుల విగ్రహం

**కోల్?కతా,**

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి గోట్ టూర్ ఆఫ్ ఇండియా ప్రారంభమైంది. కోల్‌కతాలో శనివారం ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్‌ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అక్కడికి వెళ్లలేదు. తర్వాత సాల్ట్‌లేక్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ గంగూలీ, బంగాల్ సీఎం మమత బెనర్జీలను కలువనున్నాడు. ఆ తర్వాత హైదరాబాద్ బయలుదేరతాడు. తెల్లవారుజామున కోల్‌కతాకు చేరుకున్న మెస్సి వెంట ఇంటర్ మియామీ జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సువారెజ్ కూడా ఉన్నారు. 14ఏళ్ల తర్వాత భారత్‌కు వచ్చిన మెస్సిని చూడటానికి అభిమానులు వందల సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చారు. అర్జెంటీనా జెండాలను పట్టుకొని మెస్సి, మెస్సి అంటూ నినాదాలు చేస్తూ ఘనస్వాగతం పలికారు.



# చమురు ట్యాంకర్‌ను సీజ్ చేసిన ఇరాన్

**న్యూఢిల్లీ,**

గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో భారీ పరిమాణంలో చమురును మోసుకెళ్తున్న ఒక నౌకను ఇరాన్ సీజ్ చేసింది. అందులో భారతీయులతోపాటు శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన 18 మంది సిబ్బంది ఉన్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఈ ఘటన జరిగింది. 60 లక్షల లీటర్ల చమురును అక్రమంగా తరలిస్తున్నారని, అందుకే నౌకలోని నావిగేషన్ వ్యవస్థలన్నింటినీ నిలిపివేశారని ఇరాన్ మీడియా వెల్లడించింది. గల్ఫ్‌లో అక్రమంగా ఇంధనం రవాణా చేస్తోన్న నౌకలను అడ్డుకుంటున్నట్లు ఇరాన్ ఇప్పటికే పలుమార్లు వెల్లడించింది. చమురు ఎగుమతి చేస్తోన్న దేశాల్లో ఒకటైన ఇరాన్‌లో చమురు ధరలు అతి తక్కువగా ఉంటాయి. అందుకే ఇక్కడినుంచి ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి చేసి, కొందరు భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ కార్యకలాపాలను ఇరాన్ ఎప్పటికప్పుడు అడ్డుకుంటోంది. కాగా వెనెజువెలా తీరంలో రెండు రోజుల క్రితం అమెరికా ఒక ఆయిల్ ట్యాంకర్‌ను సీజ్ చేసింది. నౌక కెప్టెన్ వెనెజువెలా, ఇరాన్‌ల నుంచి అక్రమంగా చమురు రవాణా చేస్తున్నాడన్న ఆరోపణలతో ఈ నౌకను అగ్రరాజ్యం అడ్డుకుంది. వెనెజువెలా తీరం నుంచి క్యూబాకు బయలుదేరిన ఈ భారీ నౌకను అమెరికా సైనికులు తమ అధీనంలోకి తీసుకున్నారు. హెలికాప్టర్?లో వెళ్లి షిప్?పై దిగారు. ఆయుధాలతో షిప్ సిబ్బందిని చుట్టుముట్టిన వీడియోను అమెరికా మీడియాకు విడుదల చేసింది. ఇప్పటి వరకు సీజ్ చేసిన వాటిలో ఇదే అతిపెద్ద ఆయిల్ ట్యాంకర్ డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇకముందు కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతాయని అన్నారు. అది జరిగిన రెండు రోజులకే ఇరాన్ ఈ నౌకను సీజ్ చేసింది. ప్రపంచ చమురు మార్కెట్‌కు జీవనాడిగా ఉన్న హర్మూజ్ జలసంధి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ చమురు అవసరాల్లో 20 శాతం హర్మూజ్ ద్వారానే రవాణా అవుతోంది. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం–ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల బారెల్ల చమురు వివిధ దేశాలకు వెళ్తుంది. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జీ) రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది.

# సెల్ టవర్ ఎక్కి సర్పంచ్ అభ్యర్థి నిరసన

**ఖమ్మం,**

తొలి విడత పల్లె పోరులో లెక్క తేలింది. గ్రామాల్లో హైఓల్టేజ్ క్రియేట్ చేసిన పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు మెజారిటీ గ్రామాల్లో విజయకేతనం ఎగురవేశారు. గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల అనుచరులు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. అయితే ఖమ్మం జిల్లాలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి భర్త ఓటమి జీరి?ంచుకోలేక పోతున్నాడు. ఊరి కోసం ఏ పని ఉన్నా చేశాను.. ఆపద వస్తే ముందు ఉన్నాను. ఎంతో ఖర్చు చేశాను.. చివరకు సర్పంచ్ ఎన్నికల్లో ఓడించారు.. న్యాయం చేయాలంటూ సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. కొన్ని గంటల పాటు హైడ్రామా.. ఉత్కంఠ మధ్య చివరకు ఆందోళన విరమించాడు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం హర్యా తండాలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా మాలోత్ రంగా భార్య పోటీ చేసింది. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ స్వాతి గెలుపొందింది. అయితే తాను గ్రామంలో సేవ చేస్తున్నా.. డబ్బులు ఖర్చు పెట్టినా గెలవలేదనీ, రిగ్గింగ్, అక్రమాలు చేసి తనను ఓడించారని.. న్యాయం చేయాలని కోరుతూ రంగా గ్రామంలో ఉన్న సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. దాదాపు ఆరు గంటల పాటు టవర్‌పైనే ఉండటంతో పోలీసులు, ఫైర్ సిబ్బందితో చేరుకుని మాట్లాడే ప్రయత్నం చేసినా ససేమేరా అన్నాడు. చివరకు విచారణ జరిపేందుకు ఎమ్మార్వో హామీతో ఆందోళన విరమించిన రంగా సెల్ టవర్ దిగి వచ్చాడు. దీంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. గతంలోనూ ల్యాండ్ విషయంలో ఇలాగే సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడని స్థానికులు అంటున్నారు. న్యాయం చేయకపోతే మళ్ళీ సెల్ టవర్ ఎక్కుతానని మాలోత్ రంగా హెచ్చరించాడు.

# మాజీ ఎంపీ కుసుమ కృషమూర్తి కన్నుమూత

### గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి

**అమరావతి,**


కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యుడు కుసుమ కృష?మూర్తి (85) కన్నుమూశారు. గుండెపోటు కారణంగా ఢిల్లీలోని ఓ ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ ఇవాళ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. కృష?మూర్తి 1940 సెప్టెంబర్ 11న ఉమ్మడి గోదావరి జిల్లా, అయినవిల్లి మండలం విలస గ్రామంలో జన్మించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన, ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అమలాపురం లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మూడుసార్లు పోటీ చేసి విజయం సాధించారు. 1990లో కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వ శాఖలో సేవలు అందించారు. 1980–82 మధ్య కాలంలో షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమ సంయుక్త కమిటీకి కన్వీనర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. 'దళిత వేదం' అనే పుస్తకాన్ని కూడా ఆయన రచించారు. గత కొన్నేళ్లుగా ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# పల్లె రైజింగ్‌తోనే తెలంగాణ రైజింగ్ సాధ్యం !

తెలంగాణ పల్లెపోరులో తొలిదశ పూర్తయ్యింది. మలిదశ, మూడోదశతో పంచాయితీ ఎన్నికలు పూర్తి కానున్నాయి. ఈ క్రమంలో గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ గెలుపొందినట్లు సమాచారం. గుర్తులు లేకుండా పోరు జరిగినా, సాధారణంగా అధికార పార్టీ అండదండలు ఉన్నవారే సర్పంచ్‌లుగా గెలుస్తారు. విపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలోనే గెలిచారు. బిజెపి కూడా సత్తా చాటింది. ఈ క్రమంలో గ్రామాల అభివృద్ది విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్దికి అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్దికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంలా వెన్నాడుతోంది. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులుగా కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు ఉద్యుక్తులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ఎందుకంటే తెలంగాణ పల్లెపోరులో హస్తం సత్తా చాటుతోంది. ప్రజలు సిఎంపై నమ్మకంతో ఉన్నారని తెలుస్తోంది. గురువారం జరిగిన తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల మేరకు ఏకగ్రీవాలతో కలుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,383 సర్పంచి స్థానాల్లో విజయదుందుభి మోగించారు. సిద్దిపేట మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. పలు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన ప్రతిపక్ష బిఆర్ఎస్ 1,146 పంచాయతీలను గెలుపొందింది. స్వతంత్ర అభ్యర్థులు 455 చోట్ల విజయం సాధించారు. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులు అత్యధిక సర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకున్న తీరును చూస్తే ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. మిగతా రెండు విడతల్లోనూ భిన్నంగా ఫలితాలు ఉండవు. ఉన్నా పట్టించు కోవద్దు. ఎవురు గెలిచినా గ్రామ అభివృద్దిలో భాగం చేయాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపతేం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. ఎందుకంటే రవాణాను విస్తరిస్తే గ్రామాలు వాటంతట అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతంది. ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌తో హైదరాబాద్ ప్రాధాన్యం, ఫ్యూచర్ సిటీ అవసరాన్ని ప్రపంచం గుర్తించింది. ఇందులో పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పటు గ్రామాలు పురోగమిస్తాయి. ఇటీవల ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా జరిగింది. 'తెలంగాణ రైజింగ్' పేరుతో జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్ ప్రధానంగా అంతర్జాతీయ పెట్టుబడులను సాధించటం, మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయటం; 2047 నాటికి దేశ జీడీపీలో 10శాతం వాటాను సాధించటం; చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... మొదలైన లక్ష్యాలతో జరిగింది. ఈ సమ్మిట్‌లో దాదాపుగా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర చరిత్రలో ఇదో రికార్డ్. ఇలాంటి సమయంలోనే గ్రామాలను అభివృద్దిలో భాగం చేయాలి. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను అందుకు సన్నద్ధం చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా




నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. ఈ క్రమంలో కొత్త సర్పంచ్‌ల రాకతోనే వారిని కార్యక్షేత్రంలోకి దింపాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి.

# బస్సుప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ దిగ్భ్రాంతి

**అల్లూరిజిల్లా,**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి వివరాలను అధికారులు వెల్లడించారు.అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బస్సు.. లోయలో పడి పలువురు యాత్రికులు మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించిన వారి ఆత్మ శాంతించాలని భగవంతుడును ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి బస్సు ప్రమాద ఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు హోం మంత్రి. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు హోం మంత్రి అనిత. బస్సు ప్రమాదంపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు మృతిచెందిన వార్త తన మనసును తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# బస్సు ప్రమాదంపై కలెక్టర్ ఆరా

**అల్లూరిజిలా**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన బస్సు ప్రమాదంపై ఎప్పటికప్పుడు అధికారులతో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ సమీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ దినేశ్ కుమార్ మాట్లాడారు. అన్నవరం నుంచి అరకు మీదుగా భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. శుక్రవారం తెల్లవారు జామున ఈ ఘటన జరిగిందని వెల్లడించారు. బస్సులో ఉన్న వారిలో ఇప్పటివరకు 10 మంది చనిపోయారని తెలిపారు. మొత్తం 22 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. మరికొంతమంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పుకొచ్చారు. బస్సు ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆరుగురు వరకు చిన్న గాయాలతో సురక్షితంగానే ఉన్నారని వివరించారు. అక్కడ ఉన్నటువంటి సబ్ కలెక్టర్‌తో పాటు యంత్రాంగం.. అప్రమత్తమై వెంటనే సహాయక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన బస్సు చిత్తూరుకు చెందిన ఏవీఎం ట్రాన్స్‌పోర్టుకి చెందినదిగా తెలుస్తోంది. బస్సు ఓనర్ ఏకే రామ్మూర్తి మురుకంబట్టు ప్రాంతానికి చెందిన వాసి. టూర్ ఏజెంట్ వజ్రం అనే వ్యక్తి ద్వారా ఏడు రోజుల పాటు టూరుకు బస్సును బుక్ చేసుకున్నారు. ఈనెల ఆరోతేదీన చిత్తూరు నుంచి ఈ బస్సు బయలుదేరింది.

# డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి

## కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభంలో లోకేశ్

**విశాఖపట్టణం,**

ఏపీ ప్రభుత్వం ఐటీకి ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రుషికొండ ఐటీ పార్క్‌లోని హిల్-2పై మహతి ఫిన్టెక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లు డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికీ సీఎం రాత్రి పది వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీకి ఇస్తున్న ప్రాధాన్యతతో ఇతర రాష్ట్రాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. కంపెనీల యాజమాన్యంతో ఎలాంటి లావాదేవీలు చేయమని.. కేవలం భూమి పూజ అలాగే రిబ్బన్ కటింగ్‌లకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోతున్న ఐటీ కంపెనీలకు ఉద్యోగులు నిబద్ధతో పని చేయాలని సూచించారు. విశాఖ ప్రజలు రౌడీలను తరిమేశారని.. ఇప్పుడు విశాఖపట్నం ఒక ఎకనామిక్ రీజన్‌గా మారిందన్నారు. 2047 నాటికి ఏపీ బ్జడెట్ 2.4 ట్రిలియన్లకు చేరుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. కాగా.. విశాఖ మధురవాడ ఐటీ హిల్స్‌లో పలు కార్యాలయాలకు మంత్రి భూమి పూజ చేశారు. టెక్ తమ్మిన, నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ లిమెటెడ్‌కు శంకుస్థాపనలు చేశారు. హిల్-4లో సత్వాస్ వాంటేజ్ వైజాగ్ క్యాంపస్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్‌లకు మంత్రి లోకేష్ భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# చింతలపూడి ఎత్తిపోతలు పూర్తి చేయండి

## సిఎం చంద్రబాబుకు దేవినేని వినతి

**అమరావతి,**

చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కోరారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రిని శుక్రవారం దేవినేని ఉమా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన చింతలపూడి ఆవశ్యకత గురించి సీఎంకు వివరించారు. గోదావరి జలాలు ఈ ప్రాంతానికి వస్తే రైతులు ఇక్కట్లు తీరి సిరుల పంటలు పండుతాయని చెప్పుకొచ్చారు. ఉమ్మడి కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాల్లోని 4.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. 35 మండలాల్లోని 25 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీరు అందిస్తోందని వెల్లడించారు. బృహత్తర పథకానికి గత తెలుగుదేశం హయాంలో శంకుస్థాపన చేసి శరవేగంగా పనులు జరిగాయని వివరించారు. ఇప్పటికే ఈ పథకానికి రూ. 4,170 కోట్లు వ్యయం చేశారని తెలిపారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని చెప్పుకొచ్చారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ అసమర్థ, అవినీతి పాలనలో ఆగిపోయిన ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులను అధిగమించి పూర్తి చేస్తామని దేవినేని ఉమా పేర్కొన్నారు.

# దువ్వాడ మాధురి శ్రీనివాస్‌కి బిగ్ షాక్

## అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ

## మద్యం బాటిళ్లు, హుక్కాలు స్వాధీనం

**హైదరాబాద్,**

దువ్వాడ మాధురి శ్రీనివాస్‌కి బిగ్ షాక్ తగిలింది. గురువారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ దపెండెంట్ ఫామ్‌హౌస్‌లో ఆయన పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరైనట్లు సమాచారం. ఈ క్రమంలో బర్త్ డే పార్టీని రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు నిలిపివేశారు. జన్మదిన వేడుక జరుపుకోవడానికి పోలీసుల నుంచి దువ్వాడ మాధురి శ్రీనివాస్ ఎలాంటి పర్మిషన్ తీసుకోకపోవడంతోనే భగ్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పార్టీలో అక్రమ మద్యాన్ని కూడా పోలీసులు పట్టుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ బర్త్ డే పార్టీలో 10 స్కాచ్ బాటిళ్లు, ఐదు హుక్క బాటిళ్లను ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దువ్వాడ మాధురి శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

## ఒక్కొక్కరికి 5లక్షల చొప్పున చెక్కుల అందచేత

## శిక్షకులకు 2లక్షల చొప్పున చెక్కులు పంపిణీ

**అమరావతి,**

ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు.శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# 75లోకి అడుగిడిన తలైవా రజనీకాంత్

## ప్రధాని మోడీ ప్రత్యేక అభినందనలు

**చెన్నై,**

సూపర్ స్టార్ రజనీకాంత్ శుక్రవారం 75వ పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు తలైవాకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం రజనీకాంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. '75వ పుట్టినరోజు సందర్భంగా తిరు రజనీకాంత్‌జీకి శుభాకాంక్షలు. ఆయన నటన ఎన్నోతరాలుగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. తన స్టైల్‌తో ఎన్నో ప్రశంసలు పొందారు. విభిన్న పాత్రలు చేస్తూ సినిమా ఇండస్ట్రీలో శాశ్వత స్థానాన్ని సొంతం చేసుకున్నారు. 75వ పుట్టినరోజు చేసుకుంటోన్న సంవత్సరంలోనే ఆయన ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తికావడం విశేషం. ఆయన ఇలానే మంచి ఆరోగ్యంగా ఉంటూ ప్రేక్షకులను అలరించాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని ప్రధాని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# భార్యాభర్తల మధ్య గొడవలు

## మామను కత్తితో పొడిచి చంపిన అల్లుడు

**పటాన్‌చెరు,**

సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మామను అల్లుడు కత్తితో పొడిచి చంపండం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధి బీరంగూడ కమాన్ సమీపంలో నివాసముండే చంద్రయ్య (58)ను అల్లుడు రామకృష్ణ కత్తితో పొడిచి హతమార్చాడు. రామకృష్ణకు భార్యకు మధ్య మనస్పర్ధలు రావడంతో గత మూడు నెలలుగా భార్య తల్లి గారి ఇంటి వద్ద ఉంటున్నది. గురువారం సాయంత్రం చంద్రయ్య ఇంటికి రామకృష్ణ వచ్చి భార్యతో గొడవ పడుతుండగా చంద్రయ్య వారిని వారించాడు. ఆగ్రహానికి గురైన రామకృష్ణ అంతు చూస్తానని ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి చంద్రయ్యను పొడిచి హత్య చేశాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# గోవిందరావు పేట సర్పంచ్‌గా శ్రీలత ఎన్నిక

## ఫలించని మంత్రి సీతక్క ప్రచారం

**ములుగు,**

ములుగు జిల్లా మేజర్ గ్రామపంచాయితీ గోవిందరావు పేట సర్పంచ్‌గా బిఆర్ఎస్ బలపర్చిన శ్రీలత ఎన్నికయ్యారు. గురువారం ఓట్ల లెక్కింపులో ఆమె విజేతగా నిలిచారు. సీతక్క ఐదు సార్లు ప్రచారం నిర్వహించినా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థికి అపజయమే ఎదురైంది. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కాకులమర్రి శ్రీలత భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఏటూరు నాగారం సర్పంచ్‌గా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు సతీమణి శ్రీలత పోటీచేశారు. ఆమె 3230 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. మొత్తం 8,333 ఓట్లు పోలవ్వగా బీఆర్ఎస్‌కు 5,520, కాంగ్రెస్ అభ్యర్థికి 2,330, బీజేపీ అభ్యర్థికి 64 ఓట్లు వచ్చాయి. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటింది. ములుగు జిల్లాలో అతిపెద్ద గ్రామ పంచాయతీ అయిన ఏటూరు నాగారం సర్పంచ్ స్థానాన్ని మంత్రి సీతక్క సవాల్‌గా స్వీకరించినప్పటికీ ఓటమి తప్పలేదు.

# కాంగ్రెస్ నేతల ఇలాఖాల్లో బిఆర్ఎస్ గెలుపు

**హైదరాబాద్,**

వేలం పాటల ఏకగ్రీవాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపించినా.. ప్రజాక్షేత్రంలో మాత్రం గులాబీ పార్టీ పలుస్థానాల్లో సత్తా చూపింది. హోరాహోరీగా సాగిన తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధికార కాంగ్రెస్ పార్టీకి ముచ్చెమటలు పట్టించారు. గులాబీ సైన్యం పోటీచేసిన ప్రతి పంచాయతీలో పోటీ నువ్వా-నేనా అన్నట్టు సాగింది. సంఖ్యాపరంగా కాంగ్రెస్ పార్టీకి పంచాయితీల సంఖ్య కొద్దిగా మెరుగ్గా ఉన్నట్టు కనిపించినా.. ఆ పార్టీకి గ్రామాల్లో 56శాతం వ్యతిరేక ఓట్లు పడ్డట్టు ఎన్నికల ఫలితాలను బట్టి తెలుస్తున్నది. సూర్యాపేట జిల్లా లింగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించారు. మేజర్ గ్రామ పంచాయతీకి బీఆర్ఎస్ బలపరిచిన 95 ఏండ్ల రామచంద్రారెడ్డి తిరుగులేని ఆధిక్యం కనబరిచారు. భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సొంత గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నేత మడకం జోగయ్య 84 ఓట్ల తేడాతో గెలిచారు. కాకులమర్రి శ్రీలత 3,230 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# నేటి నుంచి అండర్-19 ఆసియా కప్ ప్రారంభం

### భారత్, పాకిస్తాన్ మధ్య మరో మహా సమరం


యూఏఈ వేదికగా నేటిఅండర్-19 ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ డిసెంబర్ 14, ఆదివారం నాడు జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్ ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో నిర్వహించబడుతుంది. సీనియర్ మెన్స్ ఆసియా కప్‌లో భారత్ పాకిస్తాన్‌ను ఫైనల్‌తో సహా 3 సార్లు ఓడించింది. అయితే రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో మాత్రం పాకిస్తాన్ భారత్‌ను ఓడించింది. ఈ అండర్-19 ఆసియా కప్‌లో ఏ జట్టు పైచేయి సాధిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది. అండర్-19 ఆసియా కప్‌లో భారత్‌కు ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో విధ్వంసకర బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ కూడా భాగమయ్యాడు. నుంచి అండర్-19 ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈసారి కూడా భారత్, పాకిస్తాన్ మధ్య మరో మహా సమరం జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో టీమిండియా షెడ్యూల్ ఏమిటో, దాయాది దేశంతో ఎప్పుడు తలపడుతుందో తెలుసుకుందాం. అండర్-19 ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ డిసెంబర్ 14, ఆదివారం నాడు జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్ ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో నిర్వహించబడుతుంది. సీనియర్ మెన్స్ ఆసియా కప్‌లో భారత్ పాకిస్తాన్‌ను ఫైనల్‌తో సహా 3 సార్లు ఓడించింది. అయితే రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో మాత్రం పాకిస్తాన్ భారత్‌ను ఓడించింది. ఈ అండర్-19 ఆసియా కప్‌లో ఏ జట్టు పైచేయి సాధిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది. అండర్-19 ఆసియా కప్‌లో భారత్‌కు ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో విధ్వంసకర బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ కూడా భాగమయ్యాడు.టోర్నమెంట్ ప్రారంభం గ్రూప్ దశతో అవుతుంది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్... మలేషియా, యూఏఈలతో కలిసి గ్రూప్ %ూ%లో ఉన్నాయి. గ్రూప్ %దీ%లో శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్ జట్లు ఉన్నాయి. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని అన్ని జట్లతో ఒక్కోసారి ఆడుతుంది. ఆ తర్వాత రెండు గ్రూప్‌ల నుండి టాప్ 2 జట్లు సెమీ-ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ టోర్నమెంట్ ఫైనల్ డిసెంబర్ 21న జరగనుంది.

# భారత్ దారుణ ఓటమికి అనేక కారణాలు

తొలి టీ20లో దక్షిణాఫ్రికా జట్టుపై వంద పరుగులకు పైగా తేడాతో నెగ్గిన భారత్ రెండవ %ట%20 మ్యాచ్‌లో 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. తెలుగు తేజం తిలక్ వర్మ (62) హాఫ్ సెంచరీ చేసినప్పటికీ, ఇతరుల నుంచి సహకారం లేకపోవడంతో ఇండియాకు ఓటమి తప్పలేదు. దక్షిణాఫ్రికా మొదట బ్యాటింగ్ చేసి 213 పరుగులు చేసింది. అయితే ఛేజింగ్‌కు బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు దారుణంగా విఫలమయ్యారు. గాయం నుంచి కోలుకున్న శుభ్‌మన్ గిల్ డకౌట్ అయ్యాడు. టాస్ గెలిచిన తర్వాత కూడా ఇండియా తప్పుడు నిర్ణయాల కారణంగా ఘోరంగా ఓడిపోయింది.భారత్ మొదటి 2 ఓవర్లలోనే స్టార్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ వికెట్లు కోల్పోయింది. మూడో స్థానంలో అక్షర్ పటేల్‌ను పంపించారు, అతను పవర్‌ప్లేలో అంచనాలను అందుకోలేకపోయాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రెగ్యులర్‌గా వచ్చినట్లు మూడో స్థానంలో బ్యాటింగుకు వచ్చి ఉంటే, అతని 30- 40 పరుగుల వేగవంతమైన ఇన్నింగ్స్ మ్యాచ్‌కు ప్లస్ అయ్యేది. అక్షర్ నంబర్ 3కి రావడంతో తిలక్ వర్మతో సహా అందరు బ్యాట్స్‌మెన్‌ల స్థానాలు కిందకు జరిగాయి. ఫినిషర్ పాత్ర పోషించే శివమ్ దూబే ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఎవరైతే పవర్ హిట్టర్, స్టార్ బ్యాటర్ కాదో అతడ్ని కీలక స్థానంలో బ్యాటింగ్ కు దింపడంతో మిగతా బ్యాటర్ల స్థానాలు మారాయి. భారత %ట%20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేలవమైన ఫామ్ కంటిన్యూ చేస్తున్నారు. గిల్ ఖాతా తెరవకుండానే డకౌట్ కాగా, సూర్యకుమార్ యాదవ్ కేవలం 5 పరుగులు చేశాడు. ఈ ఏడాది గిల్ ఒక్క %ట%20 అర్ధ సెంచరీ కూడా చేయలేదు. కెప్టెన్ సూర్య %ట%20 సగటు ఈ సంవత్సరం కేవలం 14.4గా ఉంది. గిల్, సూర్యకుమార్ బాధ్యతగా ఆడకపోవడం ఇండియా ఓటమికి ఒక ప్రధాన కారణం.హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు, 7.3 ఓవర్లలో భారత్ స్కోరు 67/4. ఆ సమయానికి భారత జట్టు 12.3 ఓవర్లలో 147 పరుగులు చేయాల్సి ఉంది. అలాంటి సమయంలో ఏ బ్యాటర్ వచ్చినా జట్టు వేగంగా బ్యాటింగ్ చేస్తూ పరుగులు సాధిస్తాడని ఆశిస్తుంది. కానీ హార్దిక్ ఆ సమయంలో చాలా నెమ్మదిగా ఆడాడు. 23 బంతుల్లో హార్దిక్ పాండ్యా 20 పరుగులు చేశాడు. ఇది భారత జట్టుకు మరింత భారంగా మారింది.భారత జట్టు




ఓటమికి పునాది మొదటి ఇన్నింగ్స్‌లోనే పడింది. %ట%20 జట్టులోని ఇద్దరు భారత ఫాస్ట్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఘోరంగా విఫలమయ్యారు. వీరిద్దరూ కలిసి ప్రత్యర్థి జట్టుకు 99 పరుగులు సమర్పించుకున్నారు. బుమ్రా 4 ఓవర్లలో 45 పరుగులు ఇవ్వగా, అర్ష్‌దీప్ తన ఓవర్లలో ఏకంగా 54 పరుగులు ఇచ్చాడు. ఓ ఓవర్ లో అయితే అర్షదీప్ ఏకంగా 7 వైడ్ బాల్స్ వేశాడు.అక్షర్ పటేల్ మూడో ఓవర్లోనే, అది కూడా కీలకమైన 3వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. పవర్‌ప్లేలో వచ్చి వేగంగా బ్యాటింగ్ చేయాల్సి ఉండగా, ఇన్నింగ్స్‌లో ఆరో ఓవర్ వరకు 17 బంతులు ఆడిన అక్షర్ పటేల్ కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. అక్షర్ పటేల్ ఇన్నింగ్స్ వేగాన్ని పెంచలేకపోయాడు. 21 బంతుల్లో 21 పరుగులు మాత్రమే చేయడంతో తరువాత బ్యాటర్లపై ఒత్తిడి పెరిగింది. దాంతో మిగతా బ్యాటర్లు కీలక సమయంలో పరుగులు రాబట్టలేకపోయారు.




# రోహిత్, విరాట్‌కు గంభీర్ ఆ క్రెడిట్ ఇవ్వలేదు

### మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప విమర్శ

స్వదేశంలో సౌతాఫ్రికాతో భారత్ ఇటీవల వన్డే సిరీస్ నెగ్గడంలో స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషించారు. రోహిత్ శర్మ మూడు మ్యాచ్?ల్లో రెండు హాఫ్ సెంచరీలతో మెరిస్తే, విరాట్ ఏకంగా రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ బాది సిరీస్?లో టాప్? స్కోరర్?గా నిలిచాడు. అలాంటిది సిరీస్ విజయం తర్వాత ప్రెస్?కాన్ఫరెన్స్?లో పాల్గొన్న హెడ్?కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ఇద్దరి గురించి ప్రస్తావించలేదని మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అలాగే గంభీర్ వాళ్లకు దక్కాల్సిన క్రెడిట్ ఇవ్వలేదని ఉతప్ప విమర్శించాడు. "సౌతాఫ్రికా వన్డే సిరీస్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి హెడ్ కోచ్? గౌతమ్ గంభీర్ క్రెడిట్ ఇవ్వడం నేనైతే చూడలేదు. ఈ ఇద్దరు ఆటగాళ్లు సిరీస్?లో అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. తమ ఫామ్?పై వస్తున్న సందేహాలకు ఈ ప్రదర్శనతో చెక్ పెట్టి అందరి నోళ్లు మూయించారు. అలాగే తాము ఫామ్?లో ఉంటే టీమ్ఇండియాకు ఎంత చేయగలరో అంత చేసి చూపించారు. అలాంటిది గంభీర్ వాళ్ల గురించి మాట్లాడకపోవడం మాత్రం విచిత్రంగా ఉంది" అని ఉతప్ప తన యూట్యూబ్ ఛానెల్?లో పేర్కొన్నాడు. అయితే రోహిత్, విరాట్?కు హెడ్?కోచ్ గంభీర్?తో ఇప్పటికే విభేదాలు ఉన్నాయని ప్రచారం సాగుతున్న వేళ ఉతప్ప వ్యాఖ్యలు పుకార్లకు బలం చేకూరుస్తున్నాయి. 'నిజంగానే సీనియర్లు గంభీర్ పట్టించుకోవడం లేదా?' అన్న సందేహాలు క్రికెట్ అభిమానుల్లో కలుగుతున్నాయి. ఇక గతేడాది టీ20 వరల్డ్?కప్ నెగ్గిన అనంతరమే రో-కో పొట్టి ఫార్మాట్?కు రిటైర్మెంట్ ఇచ్చేశారు. అయితే గంభీర్ ఒత్తిడి వల్లే ఈ ఇద్దరూ టెస్టులకు గుడ్? బై చెప్పారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఈ ఏడాది అక్టోబర్?లో ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ సంచలనం సృష్టించాడు. ఈ సిరీస్?లో హిట్‌మ్యాన్ 101 సగటుతో 202 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీ సాధించాడు. దీంతో రోహిత్?కు ఈ సిరీస్?లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. ఇక ఇప్పటిదాకా రోహిత్ శర్మ 279 వన్డేల్లో 271 ఇన్నింగ్స్‌లలో 11,516 పరుగులు చేశాడు. ఇందులో వాటిలో 33 సెంచరీలు, 61 అర్ధ సెంచరీలు ఉన్నాయి.మరోవైపు, విరాట్ భారత్?లో ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. రెండు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ సహా 302 పరుగులు సాధించి ఔరా అనిపించాడు. రాంచీలో 135 పరుగులు, రాయ్‌పుర్‌లో 102 పరుగులు, విశాఖపట్నంలో 65 పరుగులు చేశాడు. దీంతో విరాట్?కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. ఓవరాల్?గా విరాట్ 308 వన్డేల్లో 296 ఇన్నింగ్స్‌ల్లో 14,557 పరుగులు చేశాడు. ఇందులో 53 సెంచరీలు, 76 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# ప్రపంచకప్ 2027నకు ముందే కింగ్ కోహ్లీ దూకుడు..?

స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీతో రాణించాడు. రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డేలో 102 పరుగులు చేయడం ద్వారా తన అంతర్జాతీయ కెరీర్‌లో 84వ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అయితే, సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల రికార్డును సమం చేయడానికి కోహ్లీకి ఇంకా 16 సెంచరీలు అవసరం.కానీ, 2027 ప్రపంచ కప్‌కు ముందు టీమిండియా ఆడబోయే మ్యాచ్‌ల సంఖ్య చూస్తే, ఈ రికార్డును చేరుకోవడం కోహ్లీకి పెద్ద సవాలుగా మారే అవకాశం ఉంది.ప్రస్తుత సమాచారం ప్రకారం, 2027 వన్డే ప్రపంచ కప్‌నకు ముందు భారత జట్టుకు కేవలం 18 వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడనుంది.






# తుది జట్టులో మార్పులు చేయలేదు

సౌతాఫ్రికాతో రెండో టీ20లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ముల్లాన్‌పూర్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సూర్యకుమార్ యాదవ్ మరో ఆలోచన లేకుండా ఛేజింగ్‌కు మొగ్గు చూపాడు. డ్యూ ఫ్యాక్టర్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పాడు.

# నేడు రెండో విడత పంచాయితీ

## 3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక

## దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ

## ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్

## భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

హైదరాబాద్,



తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ పక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు. తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్టిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేవ్శాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.

# చిన్న కాపర్తి లో ఎలాంటి రిగ్గింగ్ జరగలేదు

విచారణ అనంతరం పోలైన ఓట్లకు, కౌంటింగ్ కు సరిపోయింది

అయినా ఆర్వో పై ఎఫ్ఐఆర్...

పోలింగ్ బృందం సస్పెండ్

జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, చినకాపర్తి లో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోలైన ఓట్లు డ్రైనేజీలో బయటపడిన సంఘటన లో ఎలాంటి బోగస్ ఓటింగ్ లేదా రిగ్గింగ్ జరగలేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి 6, 7 గంటల మధ్య చిన కాపర్తి లో పోలైన బ్యాలెట్ పేపర్లు డ్రైనేజీలో బయటపడ్డాయని సమాచారం అందిన వెంటనే నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డిని వెంటనే అక్కడికి పంపించడం జరిగిందని, ఎంపీడీవో, ఆర్వో, ఇతర సిబ్బంది అందరి సమక్షంలో ఆర్డిఓ విచారణ నిర్వహించారని, విచారణ అనంతరం పోలైన ఓట్లకు, కౌంటింగ్ కు సరిపోయాయని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, గెలిచిన అభ్యర్థిని ప్రకటించిన అనంతరం, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో వారి సంతకం తీసుకున్న తర్వాత బ్యాలెట్ పేపర్లు సరి పోల్చుకున్న తర్వాత గెలిచిన, ఓడిన అభ్యర్థుల సంతకాలు కూడా తీసుకున్న అనంతరం ఆర్ఓ సంబంధిత గది నుండి బయటికి వెళ్లిపోయారని, అనంతరం ఇలాంటి సంఘటన జరిగిందని కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం బ్యాలెట్ పత్రాల అకౌంట్ మ్యాచ్ అయిన తర్వాత గన్ని బ్యాగ్ లో సీల్ చేయాల్సి ఉండగా, స్టేజ్ 2 ఆర్వో వాటిని వదిలి బయటకు వెళ్లడం, కింది స్థాయి అధికారులు వాటిని వదిలి వేయడం వల్ల ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని తెలిపారు. చిన కాపర్తి గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ లో పోల్ అయిన ఓట్లకు, బ్యాలెట్ బాక్సులో ఉన్న ఓట్లు, డ్రైనేజీలో దొరికిన ఓట్లకు ట్యాలీ అయ్యిందని, ఎక్కడ బోగస్ ఓటింగ్ గాని, రిగ్గింగ్ గాని జరగలేదని ఆమె స్పష్టం చేశారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎక్కడ లోపాలు లేవని, విచారణ తర్వాత ఆర్డిఓ సమక్షంలో దొరికిన బ్యాలెట్ పేపర్లు కూడా స్ట్రాంగ్ రూంలో భద్రపరచినట్లు కలెక్టర్ వెల్లడించారు. అయినప్పటికీ ఇందుకు బాధ్యులైన ఆర్వో పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడమే కాకుండా, విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని, అలాగే పోలింగ్ బృందాన్ని కూడా సస్పెండ్ చేసినట్లు ఆమె వెల్లడించారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

## ప్రతి 200ల ఓట్లకు ఒక కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు చేయాలి

## రీ కౌంటింగ్ సమస్య వస్తే 15 నిమిషాలలో రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం సాయంత్రం ఆమె ఆదివారం నిర్వహించనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ల పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ప్రతి 200 ఓట్లకు ఒక కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు చేయాలని, ఇందుకు గాను తక్షణమే కౌంటింగ్ కోసం ఒక పెద్ద రూమును ఎంపిక చేయాలని, ఇందుకు సంబంధించిన లే అవుట్ ను తక్షణమే తయారు చేసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎక్కడైనా రీ కౌంటింగ్ సమస్య వస్తే కౌంటింగ్ పూర్తయిన 15 నిమిషాలలో రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాల్సి ఉంటుందని, రీకౌంటింగ్ నిర్వహించాల, వద్ద అన్నది పూర్తిగా స్టేజ్ 2 ఆర్ఓపై ఆధారపడి ఉంటుందని, రీ కౌంటింగ్ కు వచ్చిన పిర్యాదుకు స్టేజ్ 2 ఆర్ఓ రీకౌంటింగ్ కు సమ్మతిస్తున్నది లేదా తిరస్కరిస్తున్న విషయాన్ని రాతపూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించాలని, ఫలితాలు ప్రకటనలో జాప్యం చేయవద్దన్నారు. కౌంటింగ్ సమయంలో టేబుల్ కు టేబుల్ కు మధ్య అట్ట పెట్టే అడ్డుగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పోలైన బ్యాలెట్ పత్రాల పూర్తి బాధ్యత స్టేజ్ 2 ఆర్ఓ దేనని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సీల్ చేసి బట్టలో కట్టి ఉంచాలన్నారు. పోలైన ఓట్లు, వినియోగించని బ్యాలెట్లు అన్నింటిని ఎస్కార్ట్ తో ఎంపిడిఓ లు ఎస్టిఓ లో జమ చేయాలన్నారు. అలాగే రిసెప్షన్ సెంటర్లో మెటీరియల్ ట్యాలీ అయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంపీడీవోలపై ఉందని అన్నారు. పోలింగ్ ను సైతం సవ్యంగా నిర్వహించేలా చూడాలని, పోలింగ్ కేంద్రాలలో పురుష ఓటర్లకు, మహిళ ఓటర్లకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రంలో ఓట్లు వేసేటప్పుడు ముగ్గురు మాత్రమే లోపల ఉండేలా చూసుకోవాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీల వద్ద కాకుండా హాల్ మధ్యలో ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిపిఓ వెంకయ్య, స్టేజ్ 2 ఆర్వోలు, ఎంపీడీవోలు, తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# కాంగ్రెస్ పాలనలో వెనుకబడ్డ అభివృద్ధి

పల్లెలు పచ్చగా ఉండాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలి

కేసీఆర్ హయాంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13:

బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు, పట్టణాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పల్లె, పట్టణం తేడా లేకుండా అభివృద్ధిలో వెనకబడి పోయాయని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆరోపించారు. రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు – 2025లో భాగంగా జిల్లాలోని మందమర్రి మండలంలో జరగనున్న మూడో విడత పోలింగ్లో మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయన శనివారం మండలంలోని అందుగుల పేట, సారంగపల్లి, పొన్నారం, వెంకటాపూర్ తదితర గ్రామ పంచాయతీలలో పార్టీ శ్రేణులతో కలిసి, ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న పొన్నారం సర్పంచ్ అభ్యర్థి పెంచాల మధు, ఆదిల్ పేట్ సర్పంచ్ అభ్యర్థి గుర్రం శ్రీనివాస్ గౌడ్, అందుగుల పేట సర్పంచ్ అభ్యర్థి లౌడం శ్రీలత రాజ్ కుమార్, సారంగపల్లి సర్పంచ్ అభ్యర్థి ఆసంపల్లి సంధ్యారాణి మల్లేష్, వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి సెగ్గం వెంకటేష్ తదితర పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో రాష్ట్రంలో అధికారం లోకి వచ్చి ఏ ఒక్క హామీ సైతం నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో పల్లెలు పచ్చగా ఉండేవని, నేడు ఎక్కడ చూసినా చెత్త చెదారం తో నిండిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పల్లెలు పచ్చగా ఉండాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ కేసీఆర్ మరల అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల వారికి సంక్షేమం పథకాలు అందించారని, అధిక పెన్షన్, అన్ని సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ రక్ష బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. తెలంగాణ కోసం నిత్య ఆలోచించే బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, బిఆర్ఎస్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# ధర్మపురి మండల అభివృద్ధే లక్ష్యం .. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

:హైదరాబాద్: డిసెంబర్ 13,( అక్షర కలం న్యూస్)

:ధర్మపురి మండలంలోని కమలాపూర్, తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాల్లో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొన్నారు.×ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..మండల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని ప్రజలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పరిపాలన కొత్త దశకు చేరిందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల నిత్యావసరాలు, జీవన ప్రమాణాలు, జీవన భద్రతను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేడు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహిణుల కోసం ?500 గ్యాస్ సిలిండర్ పథకం, రైతుల కోసం రైతుబంధు, రైతు భీమా, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డుల జారీ, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులు, విద్యార్థులకు విద్యాధన?వసతిధన రాయితీలు, నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలు వంటి పథకాలు రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలవుతున్నాయని వివరించారు.అదేవిధంగా ధర్మపురి మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రోడ్లు, తాగునీరు, మౌలిక వసతుల విస్తరణ, వ్యవసాయం, పశుసంవర్ధక రంగాల అభివృద్ధికి ఇప్పటికే పలు చర్యలు ప్రారంభించామని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# రెండోవ విడత పంచాయితీ ఎన్నికలకు భారీ బందోబస్తు

శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరిగిందని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ పరిధిలో బెల్లంపల్లి , కన్నేపల్లి , భీమిని, తాండూర్, నెన్నెల, కాసీపేట్, వేమనపల్లి 07 మండలాలలో 114 గ్రామపంచాయతీలు,112 పోలింగ్ కేంద్రాలలో, 724 పోలింగ్ లొకేషన్స్ లు కలవని, మొత్తం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1680 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు 1161, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 519 కలవని వివరించారు.రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లుకమిషనరేట్ పరిధిలో డీసీపీ ? 02 , ఏసీపీ ? 07, సీఐ లు ? 30, ఎస్ఐ లు ? 95, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు? 270, కానిస్టేబుళ్లు ? 520, హోం గార్డులు ? 240, ఆర్మ్డ్ సిబ్బంది ?190, క్యూఆర్టి టీమ్స్ ? 32,రూట్ మొబైల్ పార్టీలు ? 62, మిగతా సిబ్బంది, సుమారు 200, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిషనరేట్ పరిధిలో రెండో విడుత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అనుమానిత వ్యక్తులను బైండోవర్ చేశామని, చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, భద్రత కట్టుదిట్టం చేశామన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, స్థానిక పోలీస్, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి, ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు వివరించారు. కమిషనరేట్ లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు క్రిటికల్ పోలింగ్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, ఎన్నికలపై ప్రజల్లో భరోసా కల్పించడం జరిగిందన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13**

:రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు – 2025లో భాగంగా మండలంలో జరగనున్న మూడో విడత పోలింగ్లో జిల్లాలోని మందమర్రి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శనివారం మందమర్రి మండలంలోని వెంకటాపూర్, మామిడి గట్టు, పొన్నారం తదితర గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోతు నీలయ్య లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న పొన్నారం సర్పంచ్ అభ్యర్థి మాసు సంతోష్, వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి కొట్టే సంపత్, మామిడి గట్టు సర్పంచ్ అభ్యర్థి గజ్జె భాను తదితర పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గ్రామ సర్పంచులుగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు వివిధ సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు నేరువట్ల శ్రీనివాస్, ఎండి జమీల్, ఎండి సుకూర్, ఎర్ర రాజు, మూడారపు శేఖర్, శ్రీనివాస్, మరాటి శంకర్, రాంటెంకి దుర్గమ్మ, జాడి పోచమ్మ, పాయిరాల శ్రీనివాస్, అరుణ్, కుమ్మరి తిరుపతి, జుమ్మిడి శ్రీనివాస్, రెడ్డి లింగయ్య, తిరుపతి, రాజేందర్, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13**

:జిల్లాలోని మందమర్రి మండలంలోని పిఎంశ్రీ ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో శనివారం జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, ఆరో తరగతి ప్రవేశం కొరకు నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు 283 మంది విద్యార్థులకు గాను 174 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. విద్య, వైద్య, పోలీస్ శాఖల సహాయంతో పరీక్ష సజావుగా జరిగిందన్నారు.

## ఎన్నికలలో పొరపాట్లకు అవకాశం ఇవ్వొద్దు

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

వలిగొండ డిసెంబర్ 13 అక్షరకలం:పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హనుమంతరావు సిబ్బందికి సూచించారు. వలిగొండ మండల కేంద్రంలోని దేవి శ్రీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆయన సందర్శించి పోలింగ్ సామగ్రి పంపిణీని పరిశీలించారు.పోలింగ్ నిర్వహణ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రానికి చేరుకున్న తరువాత ఫారం–9 ప్రకారంగా బ్యాలెట్ బాక్స్ లు,బ్యాలెట్ పేపర్లు,స్వస్తిక్ మార్క్ తదితర సామగ్రిని,చెక్ చేసుకోవాలని స్పష్టం చేశారు.ఓటరు బ్యాలెట్ బాక్స్ లో రెండు బ్యాలెట్ పేపర్లు వేస్తున్నారా లేదా పరిశీలిస్తుండాలన్నారు. విధులకు గైర్హాజరైన సిబ్బందికి వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ అధికారులు, సిబ్బందికి కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు.



# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

### అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలి

### సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహన్

:

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు మండలంలోని 29 గ్రామపంచాయతీలో 29 పంచాయతీలకు, 256 వార్డులకు,రెండవ విడత గ్రామపంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తుండగా విధులకు హాజరుకానున్న పోలీస్ సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి జిల్లా ఎస్పి ముఖ్య అతిథిగా హాజరై సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు సిబ్బంది అంత ఒకే జట్టుగా పని చేయాలని ఇతర శాఖ అధికారులతో ఎన్నికల నిర్వహణలో సమన్వయంతో ఉండాలని సూచించారు స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాల సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని కోరారు, అనుకోకుండా జరిగే సంఘటనలపై సంఘటనలపై వేగంగా స్పందించాలని సూచించారు పారదర్శకంగా ఎన్నికలు ప్రశాంతంగా జరగేలా చూడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం అత్యంత ముఖ్యమని,అందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని కోరారు ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర సమన్వయం అవసరమని పేర్కొన్నారు విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలకూడదని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉండేలా చూడాలని అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లోకి రానివ్వొద్దని,100–200 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలని అన్నారు ఓటర్లు సెల్ ఫోన్స్,ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలని అన్నారు లెక్కింపు ప్రక్రియ సమయంలో అప్రమత్తంగా ఉండి వార్డుల వారీగా అభ్యర్థులను లెక్కింపు కేంద్రం నుండి కొద్ది దూరం



కుర్చోబెట్టాలని లెక్కింపు జరిగే వార్డుల అభ్యర్థులను సర్పంచ్ అభ్యర్థులను,అనుమతి కలిగిన ఏజెంట్లను మాత్రమే లోనికి అనుమతించాలని ఎన్నికల అధికారుల సూచనలు పాటించాలిని తెలిపారు...ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి1500 మంది సిబ్బందితో రెండవ విడత ఎన్నికలకు ఐదు అంచెల పోలీస్ భద్రతవిజయోత్సవ



ర్యాలీలకు బాణాసంచాకు,డీజేలకు అనుమతి లేదు రెండో విడత ఎన్నికలు జరిగే మండలాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న చివ్వెంల, పెనపహాడ్, మోతే, మునగాల, నడిగూడెం, అనంతగిరి, కోదాడ, చిలుకూరు మండలాలపై అత్యంత నిఘా ఉంచామని ఎస్పి తెలిపారు ఓటర్లు కాని వారు ఈ ఎనిమిది శ్రీమండలాల్లో ఉండకూడదని కోరారు అపోహలు సృష్టించకుండా,తప్పుడు సమాచారం ప్రచారం చేయకుండా ఉండాలని, సోషల్ మీడియాపై జిల్లా పోలీస్ శాఖ నిశిత పరిశీలన ఉన్నదని ఎవరైనా ఎన్నికల విధానానికి అటంకం కలిగించేలా ప్రవర్తించిన తప్పుడు సమాచారం ప్రచారం చేసిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని 1500 మంది పోలీస్ సిబ్బందితో ఎన్నికలకు ఐదు అంచల పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు,పోలింగ్ బూతుల వద్ద,పోలింగ్ లొకేషన్ ల వద్ద, 100 మీటర్ల పరిధి,200 మీటర్ల పరిధిలో, స్ట్రైకింగ్ ఫోర్సు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎన్నికల నియమావళి అమలు టీమ్స్, రూట్ మొబైల్ సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఆన్లైన్ వెబ్ కాస్టింగ్ ఉంటుందని ఆన్లైన్ ద్వారా ఈ కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని అన్నారు సీసీ కెమెరాలు, కెమెరాలతో ఎన్నికలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు.ఓటర్లకు,అభ్యర్థులకు సూచనలు మీ పేరు తాజా ఓటర్ జాబితాలో ఉన్నదా,లేదా నిర్ధారించుకోవాలని పోలింగ్ సెంటర్ కు సెల్ ఫోన్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు,మంట ప్రేరేపిత వస్తువు తేవొద్దని సెల్ఫీలు దిగవద్దని మీ పోలింగ్ స్టేషన్ వివరాలు ముందుగానే చూసుకోవాలని పోలింగ్ రోజున ఎన్నికల సంఘం సూచించిన18 రకాల గుర్తింపు కార్డుల్లో ఒకటైనా గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలియని వ్యక్తులకు ఓటర్ ఐడి, లేదా ఓటర్ స్లిప్ ఇవ్వొద్దని రహస్య పద్ధతిలో ఓటు వెయ్యాలని ఫలానా గుర్తుకు ఓటు వేశానని బయటకు చెప్పవద్దని కార్యకర్తలు,అభ్యర్థులు ఓటరు స్లిప్స్ పంచవద్దని,పోలింగ్ కేంద్రంలో క్యూలైన్లో నిలబడి మీ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని సిబ్బంది సూచనలు పాటించాలని పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం చేయవద్దని పోలింగ్ కేంద్రం ఆవరణంలో బయట 100 మీటర్ల దూరం లోపల ఎవరైనా ప్రచారం చేసిన, బెదిరించిన, మభ్యపెట్టిన పోలీసు సిబ్బందికి తెలియజేయలని వికలాంగులను, వృద్ధులను, మహిళలను గౌరవించాలని వారు త్వరగా ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని వేరొక ఓటరు పేరు మీద ఓటు వేయడానికి ప్రయత్నించడం చట్టరీత్యా నేరమని దీనికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని కౌంటర్ కేంద్రాల వద్ద గుమికూడడం చట్టరీత్యా అనుమతి లేదని అలాంటి వారిపై చర్యలు తీసుకోబడతాయని కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి తప్పనిసరని సౌండ్ సిస్టం, బాణాసంచా, వినియోగించడానికి అనుమతి లేదని తెలిపారు..బందోబస్తు సిబ్బందిఎన్నికల బందోబస్తుకు అదనపు ఎస్పీలు – ఇరువురు, డిఎస్పీ లు –8మంది,ఇన్స్పెక్టర్ లు – 15మంది, సబ్ ఇన్స్పెక్టర్ లు – 50 మంది,అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ లు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డు కలిపి 1500 మంది,ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో,ప్రత్యేక బలగాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ విధుల్లో ఉంటారని తెలిపారు... ఈ సమావేశంలో అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, సీఐలు రాజశేఖర్, రామారావు, స్థానిక ఎస్సై గోపికృష్ణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# ఆయన రాజకీయ యువతకు ఆదర్శనీయుడు

### 35 ఏండ్లుగా ఏకగ్రీవంగా ఎన్నిక పోలీస్ స్టేషన్‌లో కేసులు లేకుండా చేసిన నేత

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పంచాయితీ రాజ్ చట్టం రాగానే మొట్టమొదటి సారిగా 1956లో గ్రామ అధ్యక్షులుగా ఎన్నిక కాబడి వరుసగా 35 సంవత్సరాలు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయన మంచి తనానికి, పరిపాలనకు అద్దం పడుతుంది. నేటి యువ సర్పంచ్‌లకు ఎంతో ఆదర్శం ఆయన జీవితం.సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, కొక్కిరేణి గ్రామానికి చెందిన టేకులపల్లి అంబా శంకర్ రావు బొంబాయి ఖల్సా కాలేజ్‌లో డిగ్రీ పూర్తి చేసుకొని బ్యాంకు ఉద్యోగం చేస్తున్న సమయంలో గ్రామ సర్పంచ్‌గా పోటీ చేయాలనే ఆలోచన తట్టడంతో ఉద్యోగానికి రాజీనామా చేసి ఏకగ్రీవ గ్రామ అధ్యక్షులుగా ఎన్నిక కాబడ్డారు. అటు



తర్వాత సర్పంచ్‌గా ఒక సారి హుజూర్ నగర్ సమితీ అధ్యక్షులుగా పనిచేస్తూ ఏకదాటిగా 35 సంవత్సరాలు సర్పంచ్‌గా చేస్తూ ఎన లేని సేవలందించారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ 1975లో జయ భారత్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఎల్ 37, 38ద్వారా 2000 ఎకరాలు సుమారు 5 గ్రామాలకు సాగు, త్రాగు నీరు అందించిన మహనీయుడు. అదే గ్రామంలో మొట్టమొదట విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు, ప్రాథమిక విద్య ఉన్నత విద్యగా అప్‌గ్రేడ్ చేసి సుమారు 15 గ్రామాల ప్రజలు చదువుకునే విధంగా కృషి చేసిన వ్యక్తి. వారి పదవి కాలంలో పోలీస్ స్టేషన్‌లో ఒక్క కేసు కూడా కాకుండా గ్రామ పెద్దల సహకారంతోనే తగాదాలను పరిష్కరించి గ్రామాభివృద్ధికి, శాంతి యుత వాతావరణానికి బాట వేశారు. ఆ రోజుల్లోనే ఇందిరమ్మ ఇండ్లను కట్టించి పేదల సొంతింటి కలల సహకారం చేశారు. ఆయన 2000 సంవత్సరంలో వృద్ధాప్యంతో మరణించగా అదే గ్రామంలో అప్పటి పిసిసి అధ్యక్షులు ,ఇప్పటి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేశారు.ఆయనకు ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు కాగా అందరికి విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థానానికి చేర్చాడు. కుమారులలో ఒకరు సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది టేకులపల్లి శ్రీనివాస్ రావు .ఈ తరం యువ సర్పంచ్‌లకు ఎంతో ఆదర్శనీయంగా చెప్పుకోవచ్చు. ఆయన గ్రామ ప్రజల ఆదరాభిమానాలు పొందడమే కాకుండా మృతి చెందే వరకు ఖద్దర్ బట్టలు ధరించి గాంధీయ వాదిగా అంబా శంకర్ రావు కనిపించే వారని పలువురు చెప్పుకుంటున్నారు.

# మైనారిటీ స్టేటస్ సర్టిఫికెట్ ప్రక్రియ సులభతరం

### ఎన్‌సిఎంఇఐ ఛైర్మన్‌తో ఉన్నతస్థాయి సమావేశం

### సూత్రపాయంగా అంగీకరించిన మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

మైనారిటీ విద్యా సంస్థల కోసం మైనారిటీ స్టేటస్ సర్టిఫికెట్ ప్రక్రియను సులభతరం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అంగీకరించింది. ఎన్‌సిఎంఇఐ ఛైర్మన్‌తో జరిగిన ఉన్నతస్థాయి సమావేశం అనంతరం తెలంగాణలోని మైనారిటీ విద్యా సంస్థలకు ఇది ఒక మైలురాయి అభివృద్ధి. రాష్ట్ర మైనారిటీ స్టేటస్ సర్టిఫికెట్(ఎంఎస్ సీ) జారీ ప్రక్రియలో విద్యాశాఖ ప్రమేయాన్ని పూర్తిగా తొలగించే ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వ మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ సూత్రరీత్యా అంగీకరించారు. ఈ నిర్ణయం శనివారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కీలక సమావేశంలో తీసుకోబడింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ ఫోరం(టీపీఎస్ఎఫ్) ప్రతినిధులు, న్యూ ఢిల్లీకి చెందిన నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్(ఎన్.సీ.ఎం.ఈ.ఐ) గౌరవ అధికార ఛైర్మన్ ప్రొ.డా.షాహిద్ అఖ్తర్, న్యూ ఢిల్లీ జామియా హమ్దర్ద్ రిజిస్ట్రార్ కల్నల్ తాహిర్ ముస్తఫా, టీపీఎస్ఎఫ్ అధ్యక్షులు మహమ్మద్ అఖ్తర్ షరీఫ్, ఏఐఎంఈ అన్వర్, మొయజ్జమ్, ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ హిదాయత్ అలీ ఖాన్, క్రైస్తవ మైనారిటీ విద్యా సంస్థల ప్రతినిధులు రెవరెండ్ ఫాదర్ స్వామి, బ్రదర్ షో రెడ్డి, మైనారిటీ ప్రొఫెషనల్ కాలేజీలు ఖాజా హసన్, టీపీఎస్ఎఫ్ కార్యనిర్వాహక సభ్యులు ముబాషిర్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్ల భద్రపరచడంలో అధికారుల నిర్లక్ష్యం

## చిన్నకాపర్తి సంఘటనపై స్పష్టమైన ప్రకటన చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

చిట్యాల: అక్షర కలం నల్గొండ



జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో శనివారం రాత్రి దొరికిన పోలైన బ్యాలెట్ పేపర్ల విషయంలో రాష్ట్ర ఎన్నికల అధికారి ఒక స్పష్టమైన ప్రకటన చేశారు. ఈనెల 11వ తారీఖున జరిగిన స్థానిక సంస్థ ఎన్నికలలో నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని చిన్నగాపర్తి గ్రామంలో జరిగిన ఎన్నికలలో పోలింగ్ విషయంలో గాని, బ్యాలెట్ పేపర్లు లెక్కపెట్టడం విషయంలో కానీ ఎటువంటి తప్పులు జరగలేదని ఒక లేఖను విడుదల చేశారు. బ్యాలెట్ పేపర్లు భద్రపరచడంలో ఎన్నికల విధులలో ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల పోలైన బ్యాలెట్ పేపర్లు భద్రపరచడంలో నిర్లక్ష్యం వహించడంతో ఈ సంఘటన జరిగిందని తెలియజేశారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోమని జిల్లా కలెక్టర్ కు ఆదేశించామని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేస్తూ లేకన విడుదల చేసింది.

# చిన్నకాపర్తి సర్పంచ్ ఎన్నికలపై బిఆర్ఎస్ అసత్య ప్రచారం చేస్తుంది : ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల : అక్షర కలం (డిసెంబర్ 13)

నల్గొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఎన్నికల గురించి బిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారం చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ పోలింగ్ బూత్ లో ఎంజెంట్ల సమక్షంలో లెక్కింపు చేశారని, లెక్కించిన ఓట్లు, పోలింగ్ ఓట్ల లను సరి చేసుకున్నారని, ఓటింగ్ ప్రక్రియ లో ఓటర్ తోని సంతకం తీసుకుంటారని, పోలింగ్ ఆఫీసర్ సంతకం ఉంటుంది మా అభ్యర్థి 400 పై మైజారీటి తో గెలిచాడని, మొదటి విడత



ఎన్నికలు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాం అని .అన్నారు బ్యాలెట్ పేపర్ల విషయం లో సీల్ చేసిన బాక్స్ లో పేపర్ లు మిస్ అవ్వటానికి కారణం అయిన. అధికారుల పై చర్యలు తీసుకోవాలనిఅన్నారు . నకిరేకల్ నియోజకవర్గం లో మొదటి దశ ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా జరిగాయని, పోలింగ్ ఆఫీసర్ ల ను ఎలా మేనేజ్ చేస్తారో వాళ్ళకే తెలుసు అని, ఎలక్షన్ పనిర్వహణలో లో ఎలాంటి అనుమానాలు లేవు అని పోటి చేసిన అభ్యర్థులు తెలిపారని అన్నారు. నల్గొండ జిల్లాలో గత పాలనలో డిటిసి నడిపి అనేక మందిని ఇబ్బందులు పెట్టింది గా5హా ప్రభుత్వం అని, పది సంవత్సరాలో నల్గొండ జిల్లా కు మాజీ మంత్రి ఏమి చేసాడని డిండి, బ్రహ్మణవెల్లంల, అయిటిపాముల లిఫ్ట్ ఏ ప్రాజెక్టు పూర్తి చేయకుండా కాలం గడిపారని తీవ్రంగా మండిపడ్డారు. ఉమ్మడి జిల్లాకు నేడు ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువ, 100 పడకల ఆసుపత్రి పనులు ప్రారంభించామని ఆనాడు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి చేశాం నేడు కాంగ్రెస్ తోనే అభివృద్ధి చేస్తాం అని అన్నారు.

# నూతన సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన మాదగోని స్వామి గౌడ్

అక్షరకలం చండూరు



నల్లగొండ జిల్లా చండూరు మండలం చామలపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ముదిగొండ రామాంజనేయులు అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా శనివారం బి.జే.వై.ఎం అసెంబ్లీ కో కన్వీనర్ మాదగోని స్వామి గౌడ్ స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, చండూరు బి.జె.పి ప్రధాన కార్యదర్శి సోమ శంకర్ , స్థానిక నాయకులు మన్యం ప్రవీణ్ ఉన్నారు.

# దేవాలయ అభివృద్ధి పేరుతో సర్పంచి ఉప సర్పంచ్ ఘనవిజయం

నాంపల్లి అక్షర కలం

గ్రామపంచాయతీ ఎన్నికల్లో దేవాలయ అభివృద్ధి పేరుతో సర్పంచి ఉప సర్పంచ్ ఘనవిజయం సాధించారు తుమ్మలపల్లి లో ఎన్నో ఏళ్లుగా దేవాలయ ధ్వజస్తంభం బొడ్రాయి పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసి గ్రామ అభివృద్ధి కొరకు పాటు పడతామని ఎన్నికల్లో ప్రచారం చేసి ఆకిటి ప్రమీల సర్పంచిగా ఘన విజయం సాధించారు అనంతరము వెలగపూడి సుభద్రను ఉపసర్పంచిగా ఎన్నుకున్నారు వారి వారి ఇరువురుని గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించారు



# డబ్బులు తరలించిన చరిత్ర మీదే

## ఓటమిని జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్న గుంటకండ్ల జగదీశ్ రెడ్డి


## జిల్లాలో 70.41 శాతం సర్పంచ్ స్థానాలను గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ–

## సర్పంచ్ గా ఎన్నికైన వారికి అభినందనలు

## వారంతా ప్రజలకు సేవ చేయాలి

## డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత

## అభివృద్ధి పై చర్చకు రావాలని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డికి సవాలు



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

తొలి విడత జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో జిల్లాలో 70.41 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ చెప్పారు. శనివారం నల్లగొండ పట్టణంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేని మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై అర్థంలేని ఆరోపణలను చేస్తున్నాడని విమర్శించారు. పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ కి ఓటేశారని చెప్పారు. ప్రభుత్వ పనితీరుకు ఈ ఎన్నికలు రెఫరెండం అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, ఇందిరమ్మ చీరలు ఇలాంటి పథకాలు పేదలకు అందుతాయా అని ప్రశ్నించారు. జిల్లాలో 22 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా 202 సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుందని చెప్పారు. 31 మంది కాంగ్రెస్ పార్టీ రెబల్స్ కూడా సర్పంచులుగా విజయం సాధించారని చెప్పారు. వారితోపాటు పలువురు స్వతంత్రులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వస్తున్నారని వారందరినీ కలుపుకుంటే 80 శాతానికి పైగా సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నట్లు అవుతుందని చెప్పారు. నల్లగొండ జిల్లా అంటేనే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని చెప్పారు. జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యేలు జిల్లా పురోభివృద్ధికి శక్తి వంచన లేకుండా చేస్తున్న కృషి వల్లే నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. 10 ఏళ్ల పాలనలో జిల్లాలో ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టు పనులను చేపట్టని బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అభివృద్ధిపై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని పున్న కైలాష్ నేత చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ కేంద్రంలోని బిజెపితో కుమ్మక్కై కాంగ్రెస్ ప్రయత్నాన్ని అడ్డుకుందని ఆయన విమర్శించారు. తొలి విడత జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 52 శాతం బీసీలు సర్పంచులుగా ఎన్నికయ్యారని ఆయన అన్నారు. మునుగోడు ఎన్నికల్లో పోలీసు వాహనాల్లో డబ్బులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు డబ్బులు పంచారని ఆరోపించడం చూస్తుంటే దొంగే దొంగ అని అరిచినట్లుగా ఉందని అన్నారు. 2014, 2019 ఎన్నికల్లో గెలిచిన ఎంపిటిసిలు, జడ్పిటీసీలను తీసుకెళ్లిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది కాదా అని నిలదీశారు. ఎన్నికల్లో ఓడిపోయిన బిఆర్ఎస్ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని, కింద పడ్డ పై చేయి నాదే అన్నట్లు బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అభివృద్ధికి సహకరించండి తప్ప తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. గుడ్డ కాల్చి మీద వేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి శర వేగంగా జరుగుతుందని, అభివృద్ధిపై చర్చకు జగదీష్ రెడ్డి రావాలని సవాల్ విసిరారు. తాను ఏ గ్రామానికి రావడానికి అయినా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. నార్కెట్ పల్లి మండలం ఔరవాణి గ్రామ సర్పంచ్ గా పోటీ చేసిన బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయి సిగ్గులేకుండా తాను పంచిన డబ్బులు ఇవ్వాలని ఇంటింటికి తిరగడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సిగ్గుమాలిన చర్యలకు పాల్పడిన బీఆర్ఎస్ నాయకుని పై జగదీశ్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నాడని ప్రశ్నించారు. రెండు, మూడో విడత జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీలతో విజయం సాధిస్తారని, ఆ సంఖ్య 80 నుండి 90 శాతానికి చేరుకుంటుందని పున్న కైలాష్ నేత ధీమా వ్యక్తం చేశారు. రాబోయే మూడు సంవత్సరాల రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఓడిపోయిన నాయకులు బాధపడకుండా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తాం. కలిసికట్టుగా పని చేద్దాం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి, బంటు వెంకన్న, గౌతమ్, నవీన్, గోవింద్, లింగయ్య, యాదగిరి, భద్రయ్య, శ్రీను, ప్రమోద్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించండి: ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి.



అక్షర కలం/ సత్తుపల్లి



కల్లూరు మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు అభ్యర్థుల తరపున స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విస్తృతంగా గ్రామాల్లో పర్యటించి మీ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులనే గెలిపించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు అభ్యర్థులతో పాటు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న 108 సిబ్బంది

## ప్రమాద మరియు ఆత్మహత్యాయత్నానికి గురైన బాధితులకు సేవలు

అక్షర కలం/ సత్తుపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నుంచి బయలుదేరిన యల్ఎమ్ఎల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు తెలంగాణ ఖమ్మం జిల్లా తల్లాడ 108 ఆఫీస్ ఎదురుగా రిపేర్ వచ్చి ఆగిపోయింది ( మరమ్మతులకు గురైంది ). బస్సు భద్రాచలం వైపు వెళ్లడానికి వెళ్తున్నారు. అప్పటికే మధ్య రాత్రి 12(00:30). గంటలుదాటింది. చలిలోబిక్కుబిక్కుమంటున్న ప్రయాణికుల పరిస్థితిని గమనించిన తల్లాడ 108



సిబ్బంది ప్రజల సంక్షేమం కోసం 24 గంటలు అహర్నిశలు కష్టపడుతున్న 108 సిబ్బంది ఆ ప్రయాణికులకు 108 లొకేషన్ లో ఆశ్రయం కల్పించారు. సుమారు 40 మంది అందులో వృద్ధులు, చిన్న పిల్లలు మహిళలు ఉన్నారు. 108 సిబ్బంది సీనియర్ ఉద్యోగి పైలట్ ముళ్ళపాటి నరసింహారావు, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నల్లగట్ల రామారావు, ఆదూరి రాజేష్, మరొక సీనియర్108 ఉద్యోగి పైలట్ తాళ్లూరి కృష్ణ, వారికి ఏర్పాట్లు చేశారు. ఉదయం వారికి మరల కొత్త బస్సు వచ్చే వరకు వారికి అన్ని రకాల



వసతులు కల్పించారు. గమనించిన ఖమ్మం జిల్లా 108 సర్వీస్ మేనేజర్ ఆవులూరి దుర్గాప్రసాద్ మూడు జిల్లాలను నిరంతరం పర్యవేక్షిస్తున్న108 ప్రోగ్రాం మేనేజర్ పాటి. శివకుమార్, ప్రయాణికులు తల్లాడ 108సిబ్బందిని అభినందించారు.

# గ్రామ అభివృద్ధికి కృషి -- మంజుల నరసింహా గౌడ్

ఆత్మకూర్ (యం) అక్షరకలం



మండల పరిధిలోని పల్లెర్ల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలిపించినందుకు శనివారం తండ మంజుల నరసింహ గౌడ్ గ్రామంలోని ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా తన గెలుపుకు సహకరించిన సిపిఐ, బిజెపి మిత్రపక్ష నాయకులు, కార్యకర్తలకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని గ్రామంలోని సమస్యలు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్, దేవాలయాల నిర్మాణం లు, ఏ సమస్య ఉన్న నిస్వార్ధంగా పనిచేస్తానని అన్నారు.

# శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

అక్షర కలం/ సత్తుపల్లి సత్తుపల్లి

పట్టణ పరిధిలోని జీవీ మాల్ వెనక సమగ్ర యూనిట్ ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం జరిగిన శ్రీనివాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమగ్ర యూనిట్ నిర్వాహకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల తో పాటు సత్తుపల్లి



నియోజకవర్గ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, విద్యాసంస్థల అధినేత చలసాని సాంబశివరావు, కొత్తూరు ప్రభాకర్ రావు తో పాటు సమగ్ర యూనిట్ కార్యవర్గ సభ్యులు, నాయకులు, తుమ్మల అభిమానులు పాల్గొన్నారు



## ఓటుకు డబ్బులు తీసుకుంటే సచ్చిన శవంతో సమానం.

### జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమిశెట్టి వీరన్న



ఇల్లందు / అక్షర కలం.

స్థానిక ఎన్నికలలో సర్పంచులను వార్డు మెంబర్లను ఎన్నుకునేందుకు అభ్యర్థులు ఇచ్చే డబ్బులను తీసుకోవద్దని అలా తీసుకుంటే చచ్చిన వారితో సమానమని జై భారత్ బీసీ పోరాట వేదిక ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్ను శనివారం కొమరారం గ్రామంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమిశెట్టి వీరన్న మాట్లాడుతూ స్థానిక సర్పంచ్కు పోటీ చేసే అభ్యర్థులు వార్డు మెంబర్లు ఇచ్చే డబ్బులను తీసుకొని వారికి ఓటేస్తే తమ ఓటును అమ్ముకుంటే గెలిచాక వారు తమనని చులకనగా చూస్తారని ఏదైనా పని కోసం వెళ్తే డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని చులకనగా చూస్తారని ఏదైనా పని కోసం వెళ్తే డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని ప్రతి ఒక్కరు తెలుసుకొని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకొని గమనంలోకి తీసుకొనిలోకి తీసుకొని డబ్బులు వద్దని తమ గ్రామానికి ఎవరు మంచి చేస్తారో ఆలోచించి వారికి వేస్తామని చెప్పాల్సిందిగా ఆయన కోరారు. అలా చెప్పడం ఇష్టం లేనివారు తమకే వేస్తామని చెప్పి ఆలోచించి ఓటు వేయాల్సిందిగా ఆయన కోరారు. డబ్బులు తీసుకోకుండా ఓటు వేసి తమ నిజాయితీని తమ చిత్తశుద్ధిని ప్రకటించుకోవాల్సిందిగా ఆయన కోరారు

## అనారోగ్యం పాలైతే అప్పుల పాలే..

### తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజలింగు మోతె

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13:



ప్రజలు అనారోగ్యం పాలైతే అప్పుల పాలు అవుతారని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె తెలిపారు. శనివారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో వైద్యం క్రమంగా వాణిజ్య రూపం దాల్చుతోందనీ, ప్రైవేటు ఆసుపత్రుల ఖర్చులు సామాన్య ప్రజలకు అందని స్థాయికి చేరాయన్నారు. అనారోగ్యం వస్తే అప్పుల పాలవడం, ఆస్తులు అమ్ముకోవడం వంటి దుర్భర పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. ఈ పరిస్థితికి పరిష్కారం బలమైన ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ మాత్రమే అని తెలిపారు. అందరికీ ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వాల కర్తవ్యం అని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజారోగ్య వ్యవస్థకు వెన్నెముకలని, కానీ చాలాచోట్ల వైద్యులు, సిబ్బంది కొరత, ఔషధాల లేమి, మౌలిక సదుపాయాల లోపం కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లోపాలను వెంటనే ప్రభుత్వం సరిదిద్దాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్మిక వర్గం ఆరోగ్యం మరింత కీలకమని, అసంఘటిత రంగ కార్మికులు ప్రమాదకరమైన పనుల్లో పాల్గొంటున్నా సరైన వైద్య భద్రత వారికి లేదన్నారు. ఉద్యోగ ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు, ఆరోగ్య బీమా, నిరంతర వైద్య పరీక్షలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని తెలిపారు. కార్మికుడి ఆరోగ్యం కాపాడితేనే ఉత్పత్తి పెరుగుతుందని, ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ఈ సమావేశంలో టీబీఎస్ఎస్ రాష్ట్ర విద్యార్థి నాయకుడు లింగపెల్లి అభిలాష్ పాల్గొన్నారు.

## నిస్వార్థంగా పనిచేస్తా ఎర్ర సోమిరెడ్డి

### సర్పంచ్ గా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

అక్షరకలం (ఆత్మకూర్ ఎం)



మండల పరిధిలోని లింగరాజ్ పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలిపించినందుకు శనివారం ఎర్ర సోమిరెడ్డి గ్రామంలోని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. తన గెలుపుకు సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని గ్రామంలోని సమస్యలు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్ లు ఏ సమస్య ఉన్న నిస్వార్థంగా పనిచేస్తానని అన్నారు.

## నేడే కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13

: నేడు జరుగు కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం ముందస్తు ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మల్లికార్జున స్వామి వారి కళ్యాణం జరిగే తోటబావి ప్రాంతంలో కళ్యాణ మండపం డెకరేషన్, వీఐపి సిట్టింగ్, సామాన్య భక్తులకు కుర్చీలు, మీడియా గ్యాలరీ ఏర్పాట్లు చుట్టూ బారి కేడ్లు ఏర్పాట్లను పరిశీలిస్తూ అన్ని అరేంజ్మెంట్ లు కళ్యాణం వైభవంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. కళ్యాణ మండప ప్రాంతంలో భక్తులకు తాగునీటి వసతి కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా, మైక్ సిస్టమ్ అన్ని ఒకసారి చెక్ చేసుకోవాలి. స్వామి వారి కళ్యాణం కావున ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తోపులాటలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కళ్యాణ మండపం చుట్టూ, ఆలయ పరిసర ప్రాంతాలు, భక్తులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి వసతి మిషన్ భగీరథ, బయట మరుగుదొడ్ల పరిశుభ్రంగా పాటించాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులు, ఆలయ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు అందరూ సమన్వయంతో ఆలయ పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.అనంతరం 50 పడకల అతిథి గృహ సముదాయ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అతిథి గృహ పనులు ఆశించిన స్థాయిలో వేగంగా చేయట్లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిసిటీ కనెక్షన్, మిషన్ భగీరథ పైప్ లైన్ తో వాటర్ సప్లై, పెయింటింగ్, డోర్స్, విండోస్ అమర్చడం వివిధ పనులు మొత్తం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అందరి అధికారుల సమన్వయంతో అతిథి గృహ సముదాయం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.



# పంచాయతీ ఎన్నికల పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

### పోలింగ్ డిస్ట్రిబ్యూషన్/రిసెప్షన్ కేంద్రాల పరిశీలన.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,13)







నారాయణపేట జిల్లాలో రెండవ విడతలో ఆదివారం నారాయణ పేట, దామరగిద్ద, ధన్వాడ మరికల్ మండలాల పరిధిలోని గ్రామాలలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ రెండో సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ధన్వాడ, నారాయణపేట పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్/ రిసెప్షన్ కేంద్రాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పర్యవేక్షించారు. మొదటి విడత పోలింగ్ లో విధులు నిర్వహించిన వారిలో కొందరు రెండో విడత పోలింగ్ విధులకు నియమింప బడ్డారని, తొలి విడత ను విజయవంతంగా ముగించిన విధంగానే రెండో విడత పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా చెక్ చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ను పర్యవేక్షించే అవకాశం ఉందని, పోలింగ్ కేంద్రాల్లో కెమెరాలను ఎవరూ ఆఫ్ చేయవద్దని ఆమె సూచించారు. పోలింగ్ కేంద్రాల లోపలికి పోలీసులు వెళ్లరాదని, కేంద్రాల ఆవరణలోనే బందోబస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలన్నారు. ఆదివారం సరిగ్గా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియను ప్రారంభించాలని, అలాగే మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టాలనీ, ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత అబ్జర్వర్ ఆదేశాల అనంతరమే ఫలితాలను వెల్లడించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కాగా జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వర్, శ్రీను దామరగిద్ద, మరికల్ పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ / రిసెప్షన్ సెంటర్లను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ మళ్లీ పాత సంస్కృతిని ప్రవేశపెట్టింది

### హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుంది

### బిఆర్ఎస్ హయాంలో ఎక్కడ రాజకీయ ఘర్షణలకు తావు లేదు

### జిల్లాలో ఇద్దరు మంత్రుల పిఏ లు రోజు పోలీసులకు ఆదేశాలు ఇస్తున్నారు

### బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారు

### సూర్యాపేట జిల్లాలో పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా పని చేస్తున్నారు

### జిల్లాలో హోమ్ గార్డ్ లు కూడా జిల్లా ఎస్పీ లను లెక్క చేసే పరిస్థితి లేదు

### బిఆరెస్ నేతలు గెలిచిన చోట రీ కౌంటింగ్ పేరుతో ఇబ్బందులు

### చిన్న కాపర్తి లో బిఆరెస్ కు వేసిన పోలింగ్ చిట్టీలు డ్రైనేజి లలో ఉన్నాయి

### ఘటన ప్రజాస్వామ్యానికి అవమానకరం

### బిఆర్ఎస్ కు గ్రామ స్థాయిలో పటిష్ఠమైన పట్టు

### -రెండు, మూడో దశ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మెరుగైన ఫలితాలు

### మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మళ్లీ పాత సంస్కృతిని ప్రవేశపెట్టి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుందని, బిఆర్ఎస్ హయాంలో ఎక్కడ రాజకీయ ఘర్షణలకు తావు లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇద్దరు మంత్రుల పిఏ లు రోజు పోలీసులకు ఆదేశాలు ఇస్తున్నారని, బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. సూర్యాపేట జిల్లాలో పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా పని చేస్తున్నారని, జిల్లాలో హోమ్ గార్డ్ లు కూడా జిల్లా ఎస్పీ లను లెక్క చేసే పరిస్థితి లేదని అన్నారు. బిఆర్ఎస్ నేతలు గెలిచిన చోట రీ కౌంటింగ్ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని, చిన్న కాపర్తి లో బిఆర్ఎస్ కు వేసిన పోలింగ్ చిట్టీలు డ్రైనేజి లలో ఉన్నాయని, ఈ ఘటన ప్రజాస్వామ్యానికి అవమానకరమని, బిఆర్ఎస్ కు గ్రామ స్థాయిలో పటిష్ఠమైన పట్టు ఉంది. రెండు, మూడో విడత ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మెరుగైన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.నల్లగొండ జిల్లాలో గ్రామపంచాయితీ ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించలేదని ఆరోపించారు. చిట్యాల మండలం చినకాపర్తి డ్రైనేజీలో బ్యాలెట్ పేపర్ల ఘటన ప్రజాస్వామానికే అవమానంగా ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ పాత సంస్కృతిని కొనసాగిస్తూ హత్యలు, బెదిరింపులు ప్రారంభమయ్యాయని విమర్శించారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ఇలాంటి ఘటనలు జరగలేదని, ప్రస్తుతం పోలీస్ శాఖపై మంత్రుల నుంచి ఒత్తిడులు పెరిగాయని తెలిపారు. ప్రతి రోజు ఇద్దరు మంత్రులు పోలీస్ అధికారులకు ఫోన్లు చేసి బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది పోలీసులు ఎస్పీ ఆదేశాలను కూడా లెక్క చేయకుండా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లాల ఎస్పీలు, జిల్లా కలెక్టర్లు తక్షణమే చర్యలు తీసుకొని గ్రామాల్లో స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ గుండాలు, రౌడీల దాడుల మధ్య కూడా తమ కార్య కర్తలు వీరోచితంగా పోరాడుతున్నారని చెప్పారు.ఇది 100 శాతం ప్రభుత్వ వైఫల్య మని వ్యాఖ్యానించారు. గత రెండు ఏండ్లలో నల్గొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఒక్క కొత్త పని కూడా చేయలేదని విమర్శించారు. సాధ్యం కాని హామీలు ఇచ్చి రైతులు, పెన్షన్ దారులను మోసం చేశారని ఆరోపించారు. చిన్న కాపర్తిలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని తాము డిమాండ్ చేస్తున్నామని జగదీష్ రెడ్డి తెలిపారు. ఎన్నికల వేల జిల్లాలో దారుణాలు జరుగుతున్నాయని, చాలా అన్యాయంగా అధికార దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారులు కూడా కాంగ్రెస్ నాయకుల గుంపులో చేరి అక్రమాలు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ వున్నప్పుడు ఉద్యోగులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి కానీ అక్రమాలకు పాల్పడుతున్నారని, అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ నాయకులు కలిసి పోయి చేతులు కలిపారని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, కాంగ్రెస్ అంటేనే దౌర్జన్యం, దందాలని, కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రతిరోజూ మంత్రులు, ఎస్పీలకు ఫోన్ లు చేసి ప్రత్యర్థి పార్టీల నాయకులను వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ లు చేస్తున్నారని, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లు గెలిచేలా కుతంత్రాలు చేస్తున్నారని అధికారులు మా అభ్యర్థులు గెలిచిన చోట కూడా కాంగ్రెస్ నాయకుల ఒత్తిడిలకు భయపడి ఫలితాలు తారుమారు చేస్తున్నారన్నారు.నేడు రెండో విడత పోలింగ్ ఉందని, అధికారులు చటబద్ధంగా వ్యవహరించాలని కోరారు. మొదటి విడతలో 45 శాతం మంది బిఆర్ఎస్ సర్పంచ్ లు విజయం సాధించారని, రాబోయే రోజుల్లో ఎ న్నిక ఏదైనా ఇకమీదట గెలిచేది గులాబీ జెండానే అని ప్రజల గుండెల్లో కేసీఆర్ గూడు కట్టుకున్నారని, రేవంత్ రెడ్డి పనితనం అర్థం అర్థమైందని, ఇక కాంగ్రెస్ వల్ల ఏమి కాదని ప్రజలకు అర్థం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నో దౌర్జన్యలను ఎదుర్కొని నాయకులు కార్యకర్తలు పోరాటం చేస్తున్నారని, విజయడంకా మోగిస్తున్నారని కొనియాడారు. ఈ మీడియా సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, జిల్లాగ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లిఖార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, కొండూరి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, తిప్పర్తి, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు రావుల శ్రీనివాస రెడ్డి, మారగోని గణేష్, గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, జమాల్ ఖాద్రి, ఊటుకూరు సందీప్ రెడ్డి, తండు నర్సింహా గౌడ్, కందుల లక్ష్మయ్య, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# బోనగిరి లక్ష్మి భౌతిక ఖాయాన్ని సందర్శించిన సీపీఎం రాష్ట్ర నేత పి. సోమయ్య, ఎర్రబోడు గ్రామ పెద్దలు ..




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి**

:ఖమ్మం: కారేపల్లి మండలం లోని ఎర్రబోడు గ్రామలో నివసించి ప్రస్తుతం ఖమ్మం దానవయి గూడెంలో నివాసముంటున్న అనారోగ్యంతో మృతి చెందిన బోనగిరి లక్ష్మి (75) భౌతికఖాయాన్ని సీపీఎం రాష్ట్ర నేత పి. సోమయ్య, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేశ్, గోపి, వెంకటేశ్వర్లు, ఎర్రబోడు గ్రామ పెద్దలు సందర్శించారు. ఈ మేరకు ఆమె పెద్దకుమారుడు బోనగిరి యాదగిరి నీ పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సందర్శించిన వారిలో ఎర్రబోడు గ్రామ పెద్దలు దమ్మాలపాటి సీతయ్య, కురసం సత్యనారాయణ, దమ్మాలపాటి ప్రభాకర్, కడియాల రాజు, వజ్జారామారావు, దమ్మాలపాటి శ్రీను, పండగ కొండయ్య, కురసం శ్రీను, సిపిఎం నాయకులు రేగళ్ల మంగయ్య, చరప వీరస్వామి, దుప్పల్లి శ్రీను, కాంపాటి రమేష్, గాదె ఉపేందర్, మెంతిని బాబు, కరపటి లక్ష్మయ్య పూణే బాబు తదితరులు ఉన్నారు.

# అవినీతీ పరులను తరిమికొట్టడానికి సిద్దంగా ఉండండి:టిజేఎస్ పటాన్ చెరువు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉటుకూరి హనుమంతు రెడ్డి:

**హైదరాబాద్: డిసెంబర్ 12**



అవినీతీ పరులను తరిమి కొట్టడానికి ప్రజలు సిద్దంగా ఉండాలని తెలంగాణ జన సమితి పార్టీ పటాన్ చెరువు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిలుపు నిచ్చారు. ఇటివలే రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ లో విస్తరించిన 300 వందల తాజా వార్డుల జాబితా విడుదలైన సందర్భంగా ఊటుకూరి హనుమంత్ రెడ్డి మిడియాతో మాట్లాడుతూ,పటాన్ చెరువు నియోజకవర్గంలో పలు ప్రజా సమస్యలపై పోరాడి సమస్యలను పరిష్కరించామని అన్నారు. గత పది సంవత్సరాలుగా బిహెచ్ఈఎల్ నుండి హమీన్ పూర్ వరకు ఉన్నమూడున్నర కిలోమీటర్ల రోడ్డు సమస్యను ఎమ్మెల్సీ కోదండ రామ్ చట్ట సభలో ప్రస్తావించడంతో సంబందిత మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి దాదాపు 45 కోట్లు ఆ రోడ్డు పనులకు మంజూరి చేయించి రోడ్డు సమస్యను పరిష్కరించడానికి కృషి చేశామన్నారు. అదేవిధంగా హమీన్ పూర్ లేక్ లో పోల్యూటేడ్ నీరు చేరి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల నియంత్రణలో భాగంగా విషయమై సుల్తాన్ పూర్ ఎగ్జిట్ కు సంబంధించిన రోడ్డు ను పూర్తి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక డబుల్ బెడ్ రూమ్ ల విషయానికి వస్తే గత ఐదేళ్లుగా 5000 వేల డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించి ఉన్న వాటిని అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో కృషి చేశామన్నారు. ప్రస్తుతం హమీన్ పూర్ - సుల్తాన్ పూర్ లో మరిన్ని ప్రజా సమస్యలు ఉన్నాయని, అలాంటి సమస్యలను పరిష్కరించడానికి రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నకోవాలని సుల్తాన్ పూర్ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా సమస్యలు పరిష్కరించే నాయకులను ఎంచుకోవాలని, అవినీతీ పరులైన నాయకులతో అప్రమత్తంగా ఉండాలని హమీన్ పూర్, సుల్తాన్ పూర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి ..ఖాజా గౌస్ మొయినుద్దీన్.

**ఇల్లందు / అక్షర కలం.**

ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బలపరిచిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని ఒడ్డుగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోడా కిషోర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఏ ఐ సి సి నేషనల్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాజా గౌస్ మొయినుద్దీన్ మాట్లాడుతూ ఒడ్డుగూడెం ప్రజలు అభ్యర్థి బోడ కిషోర్ కు ప్రచారానికి వచ్చిన తమకు బ్రహ్మరథం పట్టారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద రైతులకు రైతుబంధు రైతు బీమా సౌకర్యాలు కల్పించిందని ఇంకా కొంతమందికి రైతు బంధు అవసరం ఉందని ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడు సంవత్సరాల కాలం ఉందని ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీటిని నెరవేస్తుందని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెల్ల రేషన్ కార్డులను నోచుకోని అర్హత కలిగిన ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇచ్చిందని, ఏ ప్రభుత్వము చేయని గొప్ప పథకాలు ప్రతి నిరుపేద ఇంటికి 200 విద్యుత్ కాల్చుకునేందుకు ఉచితంగా పథకాన్ని అందించిందని, అంతేకాకుండా ప్రతి మహిళ తన ఉన్న ఊరు నుండి రాష్ట్ర రాజధాని వరకు, ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించే బస్సు ప్రయాణాన్ని ఉచితంగా కల్పించిందని తెలిపారు. పేదవాళ్లకు మామూలుగా అయినా వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కొంత డబ్బు ఇస్తుందని, పెద్ద వైద్యానికి 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భీమా కింద ఉచిత వైద్యాన్ని అందిస్తుందని తెలిపారు. 10 సంవత్సరాలుగా నోచుకోని రేషన్ కార్డులను ఇవ్వడమే కాకుండా వీరందరికీ సన్నబియ్యాన్ని రేషన్ షాప్ ల ద్వారా అందిస్తుందని తెలిపారు ఇంకా నెరవేర్చని



హామీలను మిగతా మూడు సంవత్సరాల పాలన కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వాన నెరవేర్చి తీరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి బోడ కిషోర్ తో పాటు కాజా గౌస్ మొయినుద్దీన్, ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, నాయకులు గోపగాని రాజు ఆ ఊరు పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత పంచాయతీ ఎన్నికలకు భారీ భద్రత ఏర్పాట్లు

**సమస్యాత్మక గ్రామాల్లో అడిషనల్ డీసీపీల పర్యవేక్షణ**

**1059 కేసుల్లో 7129 మందిని బైండోవర్**

**విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**

**క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో పర్యటించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి**



:రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు 2 వేల మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. రెండో విడత పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే పోలీస్ బలగాలు చేరుకున్నాయని అన్నారు. ప్రజల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ఓటరు పోలింగ్ కు కదిలేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇప్పటికే మండలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో అడిషనల్ డిసిపిల పర్యవేక్షణలో పోలీసు బలగాలను మొహరించినట్లు తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న మండలల్లో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలు, 5 ఎఫ్ఎస్టీ బృందాలు, 15 ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిఘా కొనసాగుతోందని పేర్కొన్నారు. డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేలా చేపట్టిన తనిఖీలలో సరియైన పత్రాలు లేని సుమారు 22 లక్షల రూపాయల నగదు, 12 లక్షల విలువ చేసే మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే 1059 బైండోవర్ కేసుల్లో 7129 మందిని బండోవర్ చేసినట్లు వివరించారు.రెండో విడతల పోలింగ్ లో 77 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, వాటిల్లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ నుంచే పోలీసుల నిఘా పెంచామని, గ్రామంలో ప్రతి కదలికపై ఏసీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు.శాంతిభద్రతల దృష్ట్యా ఆయా ఎన్నికలు జరిగే మండలలో సెక్షన్ 163 ఃబొూ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో గెలుపొందిన అభ్యర్థుల విజయోత్సవ ర్యాలీలకు ఎటువంటి అనుమతి లేదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో పర్యటించిన పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# ఇల్లందు సింగరేణి కార్మికులకు చలి స్వేటర్స్ ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చిన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ.

**ఇల్లందు / అక్షర కలం.**



ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఇల్లందు ఏరియా కార్మికుల కు చలి స్వేటర్స్ (కొట్ లు) ఇవ్వాలని స్థానిక జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఇల్లందు ఏరియా లొ కెఓసి, సిహేచ్పి, సివిల్, జెకెఓసి తదితర డిపార్ట్మెంట్లు కార్మికులు రాత్రి బదిలీ లలో విధులు నిర్వహిస్తున్నారని,చలి తీవ్రత ఎక్కువగా పెరగడం మూలాన కార్మికుల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికుల కు చలి కొర్టులు ఇవ్వాలని కోరడం జరిగిందని జరిగిందని ఆయన తెలిపారు. స్పందించిన జీఎం కృష్ణయ్య సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్,క్లర్కల్ స్టాఫ్ ఇంచార్జి షేక్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# నూతన పార్లమెంట్ ప్రాంగణంలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి,**



డిసెంబర్ 13:నూతన పార్లమెంట్ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్రానికి ముందు నుంచే కుల వివక్ష, అంటరానితనం ఉండేదని, సమ సమాజ స్థాపనకై పాటు పడడంతో పాటు, మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్న రోజుల్లో ప్రజలను చైతన్యవంతులను చేసి బాల్య వివాహాలను, సతీసహగమనాన్ని, రూపుమాపిన సంఘజీవి మహాత్మ జ్యోతిబాపూలే అని తెలిపారు. అలాగే ఆయన సత్యశోధన్ అనే సంస్థను ఏర్పాటు చేసి ఎంతోమందికి బాసటగా నిలిచారని, తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్తకు సరైన గుర్తింపు బిజెపి ప్రభుత్వం ఇవ్వకపోవడం అంటే బీసీల పట్ల వివక్షగా భావిస్తున్నామన్నారు. జ్యోతిబాపూలేకు సరైన గుర్తింపు ఇవ్వాలంటే నూతనంగా ఏర్పాటు చేసిన పార్లమెంట్ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసి బిజెపి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు చంద్రగిరి చంద్రమౌళి, శాఖ పూరి భీమ్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య పూరి- కొత్తపేట డివిజన్ల మధ్య నూతన డివిజన్ ఏర్పాటుచేయాలి:చైతన్య పూరి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేశ్ యాదవ్:

హైదరాబాద్: డిసెంబర్ 13,( అక్షర కలం న్యూస్)

:చైతన్యపురి -కొత్తపేట్ డివిజన్స్ మధ్యలో కొత్త డివిజన్ ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి వార్డుల విభజనలో భాగంగా ఎల్ బి నగర్ నియోజకవర్గం లోని చైతన్యపురి, కొత్తపేట్ డివిజన్స్ లో ఎలాంటి మార్పు చేయకపోవడంతో రెండు డివిజన్స్ ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిఎచ్ఎంసి జోనల్ ఆఫీస్ కి వెళ్లి అభ్యంతరం తెలిపి రెండు డివిజన్స్ మధ్యలో కొన్ని కాలనీలు కలిపి కొత్త డివిజన్ ఏర్పాటు చేయాలనీ కోరడం జరిగింది. ఈ సందర్భంగా తోట మహేశ్ యాదవ్ మాట్లాడుతూ,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా డివిజన్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్‌తో పాటు కొత్తపేట్ డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,




కొత్తపేట్ కాలనీ పెద్దలు తోట శ్రీనివాస్ యాదవ్,సురేష్ యాదవ్, నాయకులు మల్లేష్, పాండు, జలంధర్, న్యూ ఇందిరానగర్ కాలనీ మాజీ అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా...

**- నాయిని జలాల్పూర్ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దేవి సింగ్.....**







**కొల్చారం, డిసెంబర్13(అక్షర కలం):-**

స్థానిక సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా లోని కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి లంబాడి దేవి సింగ్ ను గెలిపించాలని బ్యాట్ గుర్తుకే మన ఓటు అనుకుంటూ గ్రామ ప్రజలంతా బ్రహ్మరథం పట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గెలుపుకు నిదర్శనమని ప్రజలంతా భావించి కాంగ్రెస్ సర్పంచ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని వెంకట నరసింహులు నాయిని చిన్న రాయన్న దాసు రాములు బోండ్ల శంకరయ్య గొల్ల పాండరి కొప్పుల యేసు రాజు మన్నె నాగరాజు లంబాడి పూల్ సింగ్ గొల్ల కుమారస్వామి మాల కిష్టయ్య బైండ్ల రాజు గంగ స్వామి పోటీలో ఉన్న వార్డు మెంబర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలింగ్ బాక్సుల సురక్షిత తరలింపు

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,13)**

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ బాక్సులను సంబంధిత పోలింగ్ కేంద్రాలకు సాయుధ పోలీసు బలగాల పటిష్టమైన భద్రత నడుమ సురక్షితంగా తరలించడం జరిగింది. ఈ తరలింపు ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు



నిర్వహించారు. పోలింగ్ బాక్సులు అన్ని పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకున్నాయని అధికారులు తెలిపారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా, ఇన్సిడెంట్ ఫ్రీగా నిర్వహించేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

# దళితులకు సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

## పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13**



:దళిత సమాజానికి సామాజిక న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని, దళితులు, బలహీన వర్గాలకు నిజమైన సాధికారత విద్య తోనే సాధ్యమని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ తెలిపారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో శనివారం న్యూఢిల్లీలో అడ్వైజరీ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ తదితర



జాతీయ స్థాయి కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. జై భీమ్, జై సంవిధాన్, జై కాంగ్రెస్ నినాదంతో జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరంపై విస్తృతంగా చర్చ జరిపారు. దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని నేతలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా దేశవ్యాప్తంగా ఎస్సీ విభాగం సమావేశాలను రాహుల్ గాంధీ, రాజేంద్ర పాల్ గౌతం లు అత్యంత చురుకుగా నిర్వహిస్తూ, దళిత సమాజాన్ని ఒక తాటిపైకి తీసుకువస్తున్నారని తెలిపారు. దళితుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఎస్సీ నేషనల్ కమిటీ లో తనను సభ్యుడిగా చేర్చినందుకు రాహుల్ గాంధీకీ వంశీ కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. దళిత సమాజానికి న్యాయం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని, రాజ్యాంగం, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలే పార్టీకి మార్గదర్శకమని స్పష్టం చేసినట్లు తెలిపారు. అలాగే, బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మనుస్మృతి ఆధారిత భావజాలం దేశానికి హానికరమని రాహుల్ గాంధీ హెచ్చరించారని తెలిపారు. అదేవిధంగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఎ ? విద్య హక్కు రైట్ టు ఎడ్యుకేషన్ అంశంపై తాను ఇదివరకే పార్లమెంట్‌లో మాట్లాడిన విషయం గుర్తు చేశారు. దళితులు, బలహీన వర్గాలకు నిజమైన సాధికారత విద్య ద్వారానే సాధ్యమని, విద్య హక్కును బలోపేతం చేయకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆలోచనలను ఆధారంగా చేసుకుని దేశవ్యాప్తంగా దళితులను ఐక్యపరుస్తూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చిన రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో, ప్రజాప్రతినిధిగా దళితుల సమస్యలపై దేశమంతటా తన వంతు బాధ్యతను పూర్తిగా నిర్వర్తిస్తానని తెలిపారు.

# ఎన్నికల ముందు పంచిన డబ్బు తిరిగియాలంటూ సర్పంచ్ అభ్యర్థి గ్రామస్తులపై నిరసన

**దేవుడి ఫోటో, పురుగుల మందు డబ్బా పట్టుకొని ఇంటింటికి తిరిగిన దంపతులు**

**నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఔరవాణిలో ఘటన**

**నకిరేకల్ నియోజకవర్గం :**



అక్షర కలంనల్గొండ జిల్లా నార్కట్ పల్లి నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో వింత సంఘటన చోటుచేసుకుంది. ఔరవాణి గ్రామంలో మొత్తం ఓట్లు 1490 ఉండగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి జక్కల పరమేష్ కు 973 ఓట్లు రాగా, టిఆర్ఎస్ బలపరిచిన కల్లూరి బాలరాజుకు 517 ఓట్లు వచ్చాయి గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీకి చెందిన కల్లూరి బాలరాజు అభ్యర్థి గ్రామంలో ఓటుకు రూ 2 వేలు రూపాయలు డబ్బు పంచినప్పటికీ 456 ఓట్లతో బాలరాజు ఓడిపోయాడు. ఇంత డబ్బు పంచిన మెజారిటీ రాకపోవడంతో బాలరాజు దంపతులు ఒకరు చేతిలో దేవుడు ఫోటో పట్టుకొని , అతని భార్య పురుగుల మందు డబ్బాతో ఇంటింటికి తిరిగి ఇచ్చిన డబ్బును తిరిగి ఇవ్వాలని, నిజాయితీగా నాకు ఓటు వేసిన వారు అవసరం లేదని, వేయనివారు కచ్చితంగా తీసుకున్న డబ్బును తిరిగి ఇవ్వాలంటూ గ్రామస్థులతో బాలరాజు వాగ్వాదం చేశాడు. యాభై లేదా వంద ఓట్ల తేడాతో ఓడిపోతే ఏమైనా అనుకోవచ్చు కానీ ఇంత డబ్బు పంచినా ప్రత్యర్థి అయినా జక్కల పరమేశ్ లవ్ బారీ ఎత్తున మెజారిటీ ఎలా వచ్చిందంటూ గ్రామస్థులతో బాలరాజు దంపతులు దిగారు. గ్రామస్తులు సైతం బాలరాజు దంపతులకు ఎదురు వాగ్వాదానికి దిగారు. మీ ఇంటికి ఏమైనా డబ్బులు ఇవ్వమని వచ్చామా అంటూ గట్టిగానే నిలదీశారు. గ్రామంలోని ప్రజలు ఇటువంటి సంఘటనలు ప్రతి ఓటర్ కు ఒక కనువిప్పు కావాలని, ఓట్ల ముందు డబ్బులు తీసుకుని ఓటు వేస్తే ఇలాంటి పరిస్థితులే గ్రామ ప్రజలకు ఎదురవుతాయని , ప్రతి ఒక్కరూ నీతి నిజాయితీగా ఓటు వేసి సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఏపూర్ గ్రామంలో వార్డు మెంబర్ గెలిచిన మరణించిన వ్యక్తి

అక్షర కలం : చిట్యాల నల్గొండ జిల్లా చిట్యాల మండలం లో స్థానిక ఎన్నికల్లో అధికారుల నిర్లక్ష్యం బట్టబయలైంది మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన మందుల లక్ష్మమ్మ వార్డు సభ్యులుగా నామినేషన్ దాఖలు చేసింది . వారం రోజుల క్రితం అనివార్య కారణాలవల్ల ఆమె ఆత్మహత్య చేసుకొని మరణించింది. మరణించిన వ్యక్తి లక్ష్మమ్మ పేరును అధికారులు తొలగించకపోవడం తో నామినేషన్ పత్రాలలో ఆమె పేరు అలాగే ఉంది. లక్ష్మమ్మకు 112 ఓట్లు పోలయ్యాయి ఆమె ప్రత్యర్థి గా పోటీ చేసిన వ్యక్తికి 78 ఓట్లు రాగా మరణించిన లక్ష్మమ్మ వార్డు సభ్యులుగా విజయం సాధించింది . ఈ సంఘటనతో అధికారుల నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది



# డిసెంబర్ 15న సిఐటియు జెండావిష్కరణలు చేయాలి

**అక్షరకలం నల్గొండ**

సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా సిఐటియు నాయకులు, కార్యకర్తల ఇండ్లపైన, కార్మికుల పని ప్రదేశాలలో, అడ్డాలలో సిఐటియు జెండాలు ఆవిష్కరణ చేయాలని సిఐటియు రాష్ట్ర మహాసభ ఇచ్చిన పిలుపు మేరకు నల్గొండ పట్టణంలో విస్తృతంగా జండా ఆవిష్కరణ లు చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి. సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు నల్గొండ పట్టణ సమన్వయ కమిటీ సమావేశం సుందరయ్య భవన్ రుద్రాక్ష ఎర్రయ్య స్మారక హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 31 డిసెంబర్, 2026 జనవరి 1, నుండి 4వ తేదీ వరకు విశాఖపట్నం లో సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఆ మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు నాయకుల, కార్యకర్తల ఇండ్లపైన మరియు కార్మికుల పని ప్రదేశాల లో, అడ్డాలలో సిఐటియు జెండాలు ఎగురవేయాలని మెదక్ లో జరిగిన సిఐటియు రాష్ట్ర మహాసభ పిలుపునిచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేయాలని రాష్ట్ర మహాసభ పిలుపునిచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నవంబర్ 22న తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని




డిమాండ్ చేశారు. కార్పొరేట్, మతోన్మాద విధానాలను అవలంబిస్తున్న బిజెపి స్వాతంత్రానికి ముందు నుండి అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేయాలని చూస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కోరారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా జాతీయస్థాయిలో చర్చ జరగడం కోసం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం విశాఖపట్నం కేంద్రంగా జాతీయ మహాసభలు జరగడం శుభపరిణామమని అన్నారు. ఈ మహాసభలలో కార్మికుల పట్ల ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను చర్చించి కార్మిక హక్కుల రక్షణ కోసం సమరశీల పోరాటాలు నిర్వహించడానికి పలు తీర్మానాలు చేయనున్నట్లు వారు తెలిపారు. జనవరి 19న కార్మిక కర్షక ఐక్యత దినోత్సవాలను గ్రామీణ ప్రాంతాల్లో రైతులను, వ్యవసాయ కార్మికులను, కార్మికులను ఏకం చేసి ఘనంగా నిర్వహించాలని కోరారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి కార్మికులందరికీ కనీస వేతనం 26000 ఉండే విధంగా నిర్ణయించాలని, అసంఘటిత కార్మికులందరికీ సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పిస్తూ కార్మిక హక్కులు రక్షణ కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ విధానాలను మార్చుకొని పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను రద్దు చేస్తూ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, వివిధ యూనియన్ ల అధ్యక్ష కార్యదర్శులు గంజి నాగరాజు, కత్తుల యాదయ్య, వెంబడి వెంకన్న, సాగర్ల మల్లయ్య, గంజి రాజేష్, భీమనపల్లి శంకర్, మిర్యాల శ్రీవాణి, అనురాధ, పద్మ, పందుల లింగయ్య, బొమ్మకంటి లక్ష్మీపతి, తౌడోజు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్న కాంగ్రెస్ : మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

## చిన్న కాపర్తి గ్రామంలో రీపోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు



**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తుందని, ఎన్నికల సమయంలో అధికార దుర్వినియోగం చేస్తుందని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేసిన టీఆర్ఎస్ పార్టీ మద్దతుదారుడు వేసిన కత్తెర గుర్తుపై ఓటు వేసిన బ్యాలెట్ పత్రాలు చిన్నపిల్లలు ఆటాడుతున్న సమయంలో డ్రైనేజీలో లభించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో రిగ్గింగ్ చేసినట్లు ఆధారాలు లభించడంతో ఆయన చిన్నకాపర్తి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు ఎక్కడైతే బలంగా ఉన్నారో ఆ ప్రాంతాలలో బ్యాలెట్ పేపర్లను ఇలా చేయడం దుర్మార్గమైన చర్య అని, ఈ చర్యకు ప్రభుత్వ అధికారులు చొరవ లేకపోతే బ్యాలెట్ పేపర్లు బయటికి ఎలా వస్తాయని ఎన్నికల అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో అవినీతి చర్యలకు పాల్పడడం దుర్మార్గమైన సంఘటనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అరాచకాలు ఎక్కువయ్యాయని తమ పార్టీ నేతలను అక్రమంగా నిర్బంధించడం బెదిరించడం అక్రమ కేసులను పెట్టి వేధించడం వంటి చర్యలకు పాల్పడు తున్నారని ఆరోపించారు. ఇది కేవలం ఒక చిన్న కాపర్తి గ్రామంలోనే కాకుండా రాష్ట్రంలో తమ పార్టీ నేతలు బలంగా ఉన్న ప్రాంతంలో ప్రతి చోట ఈ ఓట్లు గల్లంతు చేసారేమో అని, అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓటు రిగ్గింగ్ జరిగిందని, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఆరోపిస్తుంటే కాంగ్రెస్ లో ఉన్న నాయకులు మాత్రం ఇలా బ్యాలెట్ పేపర్లతో ప్రజాస్వామ్యంతో చెలగాటమాడుతున్నారని అన్నారు. వెంటనే చిన్న కాపర్తి గ్రామంలో జరిగిన ఎన్నికను రద్దుచేసి తిరిగి రీ పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఈ చర్య పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు కోరనున్నట్లు తెలిపారు

# బీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు

## ఎన్నారై బీసీ సెల్ అధ్యక్షులు దూదిగామ కిరణ్ కుమార్



**అక్షరకలం నల్గొండ**

బిసి ఉద్యమానికి విదేశాలలో ఉన్న బీసీల మద్దతు కూడా తప్పనిసరి అవసరమని తప్పకుండా విదేశాలలో ఉన్నటువంటి బీసీ లందరినీ ఒక్కతాటిమీదికి తీసుకొచ్చి అన్ని దేశాల లో బీసీ ఎన్నారై చెల్లిని ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాల్లో బీసీ ఉద్యమానికి పూర్తి మద్దతు సహకారాన్ని అందిస్తామని ఎన్నారై సెల్ అధ్యక్షుడు దూదిగామ కిరణ్ కుమార్ తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీసీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రావలసిన న్యాయపరమైన రిజర్వేషన్లని ఇచ్చి తీరాలని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఇప్పటికీ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ లేదంటే ఎంత అవమానకరమో, ఎంత రాజకీయ వివక్షత చూపిస్తున్నారో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా బిసి ప్రజలంతా ఒక్కతాటి మీదకు వచ్చి బీసీలకు రావలసినటువంటి విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అతి త్వరలో యూకె లో బీసీ సంఘాల సమావేశం ఏర్పాటు చేసి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణన్న ని ముఖ్యఅతిథిగా పిలిచి ప్రపంచం మొత్తం ఆశ్చర్యం పోయే విధంగా బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం నూతనంగా నియామకం అయిన ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు దూదిగామ కిరణ్ కుమార్ కు బీసీ జేఏసీ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ మునస ప్రసన్న కుమార్, విద్యార్థి జేఏసీ చైర్మన్ ఐతగోని జనార్దన్ గౌడ్, జిల్లా ప్రదానకార్యదర్శి గజ్జి అజయ్ యాదవ్, కో ఆర్డినేటర్ చెన్నూరి భరద్వాజ్, జేఏసీ పట్టణ అధ్యక్షులు పుట్టా వెంకన్న, వైస్ చైర్మన్లు చిలకరాజు సతీష్ కుమార్, మార్గం సతీష్ కుమార్, జిల్లాకన్వీనర్ కర్నాటి యాదగిరి నేత, గడగోజు విజయ్ కుమార్, అంబటి శివ, బతుక సతీష్ యాదవ్, సంయుక్త కార్యదర్శి అనంత నాగరాజుగౌడ్, పులిపాటి జీవన్, గంజి రాజేందర్ నేత, కైరంకొండ శివశంకర్, రాపోలు సాయి తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత ఎన్నికలకు పటిష్ట భద్రతా

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు**

**ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదు**

**దామరచర్ల లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ**

**ప్రజలు శాంతి యుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి**

**అక్షరకలం నల్గొండ**

జిల్లాలో రెండవ విడత ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా యస్పి శరత్ చంద్ర పవర్ తెలిపారు. దామరచర్ల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ భద్రత ఏర్పాట్లు జిల్లా ఎస్పి పరిశీలించి అనంతరం మాట్లాడుతూ..ఈ నెల 14న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మొత్తం 10 మండలాల్లోని 282 గ్రామ పంచాయితీలలో 2418 పోలింగ్ కేంద్రాలలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి మండలానికి ఒక డియస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకునుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన, రౌడీ షీటర్లు, ట్రిబుల్ మంగ్లర్స్ ను బైండవర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, గొడవలు, అల్లర్లు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు. జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు.ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం, డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

# ఈనెల 17న జీఎంఆర్ 11, బిఎస్ఆర్ 11 టీంల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్

## పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్



అక్షరకలం నల్గొండ

క్రీడాకారులలో ఉత్సాహం నింపేందుకే ఈనెల 17న నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో జీఎంఆర్ 11, బిఎస్ఆర్ 11 టీమ్ ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తెలిపారు.నల్గొండ పట్టణంలోని ఎన్జి కళాశాలలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ పి ఎల్ 6 క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా క్రీడాకారులను ఉత్సాహ పరిచేందుకు ఈనెల 17న మధ్యాహ్నం 3 గంటలకు నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జట్ల మధ్య జరిగే ఫ్రెండ్లీ మ్యాచ్ కు సంబంధించి శనివారం ఎన్జీ కళాశాలలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ పి ఎల్ 6 క్రికెట్ టోర్నమెంట్ కు విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు మరో మంత్రి, ఇండియన్ క్రికెట్ టీం మాజీ కెప్టెన్ అజహారుద్దీన్ పాల్గొంటారని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మందడి శ్రీనివాసరెడ్డి, జూలకంటి శ్రీనివాస్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బొజ్జ శంకర్, బుర్రి యాదయ్య, సమద్, ముషంపల్లి ఉపసర్పంచ్ బీరం కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, గుమ్మల నాగిరెడ్డి, చింతపల్లి గోపాల్, పాదం అనిల్, యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి కార్తీక్, గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, దాసరి విజయ్, రంజిత్, పెరిక అంజయ్య, ఆర్గనైజర్స్ బోనగిరి ప్రభాకర్, పాలకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యత, భద్రత ఆరోవాలదే

ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

నిబంధనల ప్రకారం రిజల్ట్ వెల్లడి చేయాలి

2418 పోలింగ్ కేంద్రాలకు 2898 పిఓలు, 3334 మంది ఓపిఓ ల నియామకం

జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు

ఎవరు తప్పు చేసినా క్రిమినల్ చర్యలు

జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

మాడుగులపల్లి మండలంలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ తనిఖీ






అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు.ఆదివారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 10 మండలాలలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న దృష్ట్యా శనివారం ఆమె మాడుగులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ( డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్) కేంద్రాన్ని తనిఖీ చేసి ఎన్నికల సామాగ్రి పంపిణీకి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అంతేకాకుండా స్టేజ్ 2 అధికారులతో మాట్లాడారు.గ్రామపంచాయతీ ఎన్నికలలో ఫోలింగ్ తో పాటు, ఓట్ల లెక్కింపును పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి వివాదాలకు, నిర్లక్ష్యానికి తావివ్వొద్దని పోలింగ్, కౌంటింగ్ అధికారులు, సిబ్బందితో చెప్పారు. ముఖ్యంగా పోలైన బ్యాలెట్ ల భద్రత, బాధ్యత పూర్తిగా స్టేజ్ 2 రిటర్నింగ్ ఆఫీసర్ పై ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కౌంటింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, రీ కౌంటింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. రీకౌంటింగ్, ఇతర విషయాలపై సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయానికి కౌంటింగ్ ను ప్రారంభించాలని, ఫలితాల వెల్లడికి జాప్యం చేయవద్దని, ఎవరి అనుమతి కోసం ఆగవద్దని, ఎన్నికల నిబంధనల ప్రకారం రిజల్ట్ వెల్లడి చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ఏ ఒక్క వ్యక్తికి అనుకూలంగా, లేదా పార్టీకి అనుకూలంగా ఉండకూడదని, ఎవరైనా తప్పు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆదివారం ఎన్నికలు జరగనున్న 10 మండలాల్లోని 250 పోలింగ్ కేంద్రాల లోకషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. స్టేజి 2 ఆర్ వో లు కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత పోలైన బ్యాలెట్ పత్రాలను భద్రపరిచే బాధ్యత వారిదేనని, మరుసటి రోజు దగ్గరలోని ఎస్టీవోలో జమ చేసే వరకు వారే భాద్యత వహించాలని తెలిపారు. సుమారు 5000 మంది సిబ్బంది సేవలను 2 వ విడత పోలింగ్ లో వినియోగించుకుంటున్నామని, వెబ్ కాస్టింగ్ తో పాటు, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశామని, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దూరంగా ఉండే పోలింగ్ కేంద్రాలకు ముందుగానే మెటీరియల్ ను పంపించే ఏర్పాటు చేశామని, అంతేకాక పెద్ద మండలాలైన దామరచర్ల, నెరేడుగొమ్ము వంటి మండలాలలో పెద్ద గ్రామపంచాయతీలకు జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షణకు నియమించడం జరిగిందని, ఆదివారం నాటి పోలింగ్, కౌంటింగ్ లను సరైన సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె వెల్లడించారు. కాగా ఈనెల 14న 2 వ విడత మిర్యాలగూడ డివిజన్లోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగుల పల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మండలాల్లోని 2418 పోలింగ్ కేంద్రాల పరిధిలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకుగాను 2898 మంది పిఓలు, 3334 మంది ఓపిఓ లను మించడం జరిగింది. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# నా డబ్బులు నాకు ఇవ్వండి.!




## పంచిన డబ్బులు తిరిగి అడుగుతున్న అభ్యర్థులు

అక్షరకలం చండూరు

ఇటీవల జరిగినతొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుస్తాం అని కొందరు అభ్యర్థులు విచ్చలవిడిగా అప్పులు తెచ్చి, భూములు అమ్ముకొని మరీ.. డబ్బులు పంచిన విషయం తెలిసిందే. కానీ ఇప్పుడు ఓడిపోయిన కొందరు అభ్యర్థులు తాము ఓట్ల కోసం పంచిన డబ్బులను తిరిగి ఇవ్వాలని ఓటర్లను డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ లోని ఓ మండలంలో ఒక గ్రామంలో ఓడిపోయిన ఒక సర్పంచ్ అభ్యర్థి గోనె సంచితో ఓటర్ ల ఇంటిముందు కు వెళ్లగా కొందరు ఓటర్లు స్వచ్ఛందంగా అభ్యర్థి మీద సానుభూతితో అతను పంచిన మద్యం సీసాలు, డబ్బులు వెనక్కి ఇచ్చినా.... కొందరు మాత్రం నిన్ను ఎవరు ఇవ్వమంటే ఇచ్చావు మళ్ళీ ఎందుకు అడుగుతున్నావు ఆ డబ్బు ఎప్పుడో ఖర్చు చేశాం తిరిగి ఇచ్చే ప్రసక్తే లేదు అని గొడవకు దిగుతున్నారని సమాచారం..

# గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి....

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్....

మెదక్, డిసెంబర్13, (అక్షర కలం):-





శనివారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ప్రాంగణంలో 14వ తేదీన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయో వృద్ధులు, దివ్యాంగుల కొరకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఓ, ఓపిఓలు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్ మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం వంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పిఓలు, ఓపిఓలతో మొత్తం మెటీరియల్ తీసుకున్నారా, పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంగం మార్గదర్శకాలు మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. . ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13

:బెజ్జంకి మండల కేంద్రంలోని సత్యసాయి గురుకుల విద్యానికేతన్, చిన్నకోడూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం, సిద్దిపేట రూరల్ మండలం సంబంధించి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ మరియు స్వీకరణ కేంద్రంను శనివారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల విధులకు నియమించిన అధికారులందరూ తప్పనిసరిగా ఎన్నికల సామాగ్రి పంపిణీ మరియు స్వీకరణ కేంద్రంలో రిపోర్ట్ చెయ్యాలని గైర్హాజరు అయిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బెజ్జంకి, చిన్నకోడూర్ మండలాల్లో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అందరికీ లంచ్ ఏర్పాట్లలో సరిగ్గా లేనందున అసహనం వ్యక్తం చేశారు. ఏ ఒక్కరికి కూడా అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు. స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్ లు అన్ని చెక్ చేసుకోవాలని తెలిపారు.




పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్, ఇతరత్ర సామాగ్రి అన్నియు సిబ్బంది అన్ని తనికి చేశాకే లంచ్ చేసి జోనల్ అధికారులతో కలిసి మీకు కేటాయించిన గ్రామాలకు వెళ్ళాలని తెలిపారు. గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ లకు వెళ్లిన తర్వాత ఫర్నిచర్ మిగతా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం పోలింగ్ అధికారులు ఉదయం 6 గంటలకు అన్ని సిద్ధం చేసుకుని 7 గంటలకు ఓటింగ్ మొదలవ్వాలని ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతాన్ని అందివ్వాలని తెలిపారు. మధ్యాహ్నం 1 వరకు ఓటింగ్ కొనసాగాలని 1 తర్వాత కూడా ఓటర్లు లైన్ లో ఉన్నవారికే ఓటు వేయడానికి అనుమతించాలని తెలిపారు. పోలింగ్ సెంటర్ లో అన్ని సదుపాయాలతో పెద్దగా ఉన్న గదిని కౌంటింగ్ సెంటర్ కు ఏర్పాటు చేసుకుని మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ లో ఏజెంట్, సిబ్బందికి ఎవ్వరికీ కూడా ఫోన్ అనుమతిలేదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో రాత్రి భోజనం రేపటి అన్ని సదుపాయాలు కల్పించాలని పంచాయతీ సెక్రటరీ లను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, జెడ్పీ సిఈఓ రమేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఆయా మండల ఎంపీడీవోలు, తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955